ong-5_ong-5.qxd 1/6/2026 10:33 PM Page 1



## రహదారి ప్రమాద రహిత జిల్లాగా చేద్దాం

**ఒంగోలు, ప్రభాతవార్త**







ప్రకాశంను రహదారి ప్రమాద రహిత జిల్లాగా చేయటం కోసం అందరూ కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రత మాసోత్స వాలలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యం లో మంగళవారం ఒంగోలులో ప్రకాశం భవనం నుంచి మినీ స్టేడియం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, మేయర్ గంగాడ సుజాతలతో కలిసి ఆయన జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణతో భద్రత- సాంకేతికతతో పరివర్తన అనే ఇతి వృత్తంతో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా నెల రోజుల పాటు విస్తృత స్థాయిలో ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు న్విహిస్తున్నట్లు తెలిపారు. తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలు పాటించడం మన అందరి బాధ్యత అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటోందని, దీని వల్ల కూడా ప్రమాదాలు తగ్గుతాయన్నారు. మేయర్ మాట్లాడుతూ ప్రజల భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రయాణ సమయంలో అందరూ బాధ్యతగా ఉంటే ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డీటీసీ ఆర్.సుశీల, రహదారులు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపి నాయక్, ఒంగోలు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్ చేసిన పనివల్ల రాష్ట్రానికి కోట్లు నష్టం

**- రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న మంత్రి గొట్టిపాటి**

**జె.పంగులూరు, జనవరి 6, ప్రభాతవార్త**



రైతుల భూములకు సంబంధించి పట్టాదార్ పాస్ పుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి ఫోటోలు ముద్రించు కోవడం వలన ఇప్పుడు మళ్లీ పాస్ పుస్తకాలు ముద్రించాల్సి వచ్చిందని, అందువలన రాష్ట్ర ప్రభుత్వానికి కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని చందలూరు హైస్కూల్ దగ్గర జరిగిన కార్యక్రమంలో రైతుల భూములకు చెందిన 200 మందికి పాస్ పుస్తకాలను మంగళవారం సాయంత్రం మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ, రైతుల పాస్ పుస్తకాలపై రైతుల ఫోటోలు గాని వాళ్ళ తండ్రుల ఫోటోలు ఉండాలెగాని, జగన్ మోహన్ రెడ్డి మాత్రం నియంతృత్వంగా తన ఫోటోలు ముద్రించుకున్నాడని, దీనివలన రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు.



ఇప్పుడు మన ప్రభుత్వంలో రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను ఇస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 27 లక్షల పాస్ పుస్తకాలను ప్రింట్ చేశారని, మిగతావి కూడా త్వరలోనే వస్తాయని చెప్పారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రస్తుతం పంపిణీ జరుగుతుందన్నారు. చందలూరు గ్రామంలో 200 మంది రైతుల భూములు సర్వేసినెం కింద ఉండటం వలన, బ్యాంకర్లు రైతులకు రుణాలు ఇవ్వలేదని, సమస్య తన దృష్టికి కూడా వచ్చిందని మంత్రి చెప్పారు. మండల రెవెన్యూ అధికారుల కృషి ఫలితంగా ఇప్పుడు ఆ రెండు వందల మంది రైతులకు బ్యాంకు రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకున్నారని, సమస్య పరిష్కారమైందని అన్నారు. ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దంకి ఆర్డీఓ లక్ష్మీప్రసన్న, తాసిల్దార్ సింగారావు, గ్రామ సర్పంచ్ కృష్ణారావు, డిప్యూటీ తాసిల్దార్ అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన నేత బాలసుబ్రమణ్యం జన్మదినోత్సవ వేడుకలు

**సంతనూతలపాడు, జనవరి 6, ప్రభాతవార్త**



మద్దిపాడు మండల కేంద్రంలో జనసేన పార్టీ అధ్యక్షులు నున్నా బాలసుబ్రమణ్యం జన్మదినోత్స వ వేడుకలను వారి మిత్ర బృందం ఘనంగా నిర్వహించారు. మొదట రాచవారిపాలెం గ్రామంలో ఏ. వెంకటేశ్వర్లు, నూక తోటి ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు, పెన్సిల్ రబ్బర్స్ పంపిణీ చేశారు. కీర్తిపాడు ప్రభుత్వ పాఠశాలలో కె. అఖిల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మిఠాయిలు, పెన్నులు, పెన్సిల్స్,పాడ్స్ పంపిణీ చేశారు పంపిణీ చేశారు. గాజులపాలెం లొ పి. అజయ్, వి. ఆంజనేయులు, ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. గుండ్లపల్లి లొ ప్రభుత్వ పాఠశాలలో జి. సోమశేఖర్, ఎస్. రంగారావు, ఏ. కోటేశ్వరరావు ల ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్స్, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్. లు పంపిణీ చేశారు. మద్దిపాడు మండల జనసేన పార్టీ కార్యాలయంలో మండల నాయకులు జనసేన పార్టీ మండల అధ్యక్షులు నున్నా బాలసుబ్రమణ్యము ను మండల జనసేన పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు డి. నాగరాజు, సుధాకర్, ఎన్. శీను, సత్యం, డి. రామారావు, భాషా, బుజ్జి తదితరులు పాల్గొన్నారు . మద్దిపాడు కేంద్రంలో ఎస్సీ బీసీ హాస్టల్స్ లో నూనె శీను, ఏడు గుండ్ల సత్యం, దండె రామారావు, షేక్ బాషా, కమలం బుజ్జి ఆధ్వర్యంలో విద్యార్థులకు చాపలు పంపిణీ చేశారు. కొలచన కోట గ్రామంలో ఎన్.వంశీ కిరణ్ , కే శ్యాంసుందర్, జి. సుధీర్ బాబు ఆధ్వర్యంలో పలుచోట్ల మొక్కలు నాటారు.

## రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీచేసిన దామచర్ల

**కొత్తపట్నం,డిసెంబర్ 6 ప్రభాతవార్త**



కొత్తపట్నం మండలం రాజుపాలెం గ్రామపంచాయతీ వద్ద మీ భూమి మీ హక్కు అనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో అధ్యక్షులుగా కొత్తపట్నం తాసిల్దార్ డి రామానాయుడు వహించారు. తాసిల్దార్ మాట్లాడుతూ పాయికారి కండ్రిక పాదర్తి రాజుపాలెం గ్రామాలలో పాస్ పుస్త కాలు పంపిణీ చేశామని మిగిలిన రెవిన్యూ పంచాయతీలలో కూడా పంపిణీకి సిద్ధం చేస్తామని తెలియజేశారు. రెవెన్యూ సమస్యలపై ప్రత్యేకంగా రెవిన్యూ అధికారులు గ్రామాలకు వచ్చినప్పుడు రైతులు పనులకు వెళ్లకుండా మీ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.రాజుపాలెం సచివాలయం దగ్గర మీ భూమి మీ హక్కు పట్టాదారు పాసు పుస్తకాలు కార్యక్రమం జరిగింది. పట్టాదారు పాస్ పుస్తకాలు మన తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తి దానిపై గత వైసిపి ప్రభుత్వం రైతుల పాస్ పుస్తకాలు, హద్దురాళ్ల మీద జగన్ ఫోటో ఏందని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం నూతన సంవత్సర కానుక భూ హక్కు పత్రాలు స్థానంలో ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పుస్తకాలు అందజేయడం జరుగు తుందనీ. ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి రైతులకు పాస్ పుస్తకాలు అందజేయడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీ అధికారులు చొరవ చూపించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. సిసి రోడ్లు 8 గ్రామాలలో వేయాల్సి ఉందని త్వరలోనే నిధులు కేటాయించి వేస్తామని తెలియజేశారు. ఆర్వో ప్లాంట్ల ను ప్రతి గ్రామం పరిధిలో ఏర్పాటు చేసి పరిశుభ్రమైన మంచినీటిని ప్రజలకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు, గ్రామ సర్పంచ్ కొండూరు పోలమ్మ, టిడిపి నాయకులు రామచంద్ర గౌడ్, కొండూరి తిరుపతి, జాలయ్య, బలగాని వెంకటేశ్వర్లు, మాటూరి కృష్ణారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ చాపల జాలరాం, మేకల జకరయ్య, టిడిపి మండల యువజన అధ్యక్షులు పిన్ని దేవప్రసాద్ ,బందారు మదన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ఒంగోలు, ప్రభాతవార్త**




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఒంగోలు పట్టణ టేబుల్ క్యాలెండర్ 2026 ను ప్రకాశం జిల్లా సంఘం అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంఘ కార్యాలయం నందు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వరకుమార్, ఒంగోలు పట్టణ అధ్యక్షులు మోటా శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, ఒంగోలు పట్టణ కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, చెంచారావు, ఇదర శ్రీనివాసులు, ఒంగోలు తాలూకా కార్యవర్గ సభ్యులు శ్రీనాథ్‌బాబు, శ్రీవత్స వ, నితీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### 222 గ్రామాల తాగునీటి ఘోష..

# అధికారుల నిర్లక్ష్యానికి బలైన సాగర్ నీరు..!

*- పైపు పగిలినా క్షేత్రస్థాయిలో స్పందన శూన్యం*
*- మంత్రి డోలా నియోజకవర్గంలో 32 గ్రామాలకు ఆగిన నీటి సరఫరా*
*- ఫ్లోరైడ్ నీటితో ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ముప్పు*
*- అధికారుల మధ్య సమన్వయ లోపమే అసలు కారణమంటున్న గ్రామస్తులు*

**కనిగిరి/మార్కాపురం, ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లాలోని కనిగిరి నియోజకవర్గ ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రామతీర్థం పథకం నుంచి సాగర్ జలాలను సరఫరా చేసే ప్రధాన పైపులైన్ దెబ్బతినగా, సంబంధిత అధికారులు సకాలంలో స్పందించకపోవ డంతో గత 10 రోజులుగా 222 గ్రామాలకు తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. కనిగిరి, పీసీపల్లి, వెలిగండ్ల, పామూరు మండలాల్లోని 190 గ్రామాలు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలా వీరాంజనేయ స్వామి నియోజకవర్గమైన కొండపి పరిధిలోని మర్రిపూడి మండలానికి చెందిన 32 గ్రామాలకు రామతీర్థం పథకం ద్వారా శుద్ధజలాలు సర ఫరా ఆగాయి. అయితే మర్రిపూడి మండలం గంగ పాలెం, లక్కిరెడ్డిపాలెం, అయ్యపరాజుపాలెం పరిసరాల్లో సుమారు 5 కిలోమీటర్ల మేర ప్రధాన పైపులైన్ పూర్తిగా దెబ్బ తినడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. ఫ్లోరైడ్ నీటితో ఆరోగ్య సంక్షోభం ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతమైన కనిగిరి నియోజకవర్గంలో బోర్లు, బావుల్లో ఫ్లోరిన్ మోతాదు అధికంగా ఉండటంతో స్థానిక నీటిని తాగలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే నియోజకవర్గంలో ఫ్లోరోసిస్, కిడ్నీ సమస్యలు, డయాలసిస్ బాధితులు వందల సంఖ్యలో ఉన్నారు. సాగర్ నీరు నిలిచిపోవడంతో ప్రజలు మళ్లీ ఫ్లోరైడ్ నీటినే తాగాల్సి రావడం తీవ్ర ఆందోళనకు దారి తీస్తోంది. పాత పైపులే



సమస్యకు మూలం సుమారు 20 ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ పైపులైన్ చెరువు ప్రాంతాల గుండా వెళ్లడంతో వరద నీటికి దెబ్బతిందని అధికారులు చెబుతున్నారు. పైపులు లోతున ఉండటంతో తాత్కాలిక మరమ్మత్తులు సాధ్యం కావడం లేదని, ఇనుప పైపులైన్ ఏర్పాటు చేస్తేనే శాశ్వత పరిష్కారం సాధ్యమని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. అధికారుల వివర ణఈ విషయమై జడ్పీ సీఈవో చిరంజీవి స్పందిస్తూ, "రామతీర్థం పథకం నుంచి కనిగిరి నియోజకవర్గానికి వచ్చే సాగర్ నీటి పైపులైన్ దెబ్బతిన్న విషయం మా దృష్టికి వచ్చింది. ఇందుకు సంబంధించిన ఎస్టిమేషన్ సిద్ధం చేసి ప్రభుత్వ అనుమతుల కోసం ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి తాగునీటి సరఫరాను పునరుద్ధరిస్తాం. అయితే పూర్తిస్థాయి మరమ్మత్తులకు మరో 20 రోజుల వరకు సమయం పట్టే అవకాశం ఉంది" అని తెలిపారు. ప్రజల స్పంద నఅయితే అధికారులు ఇస్తున్న హామీలపై గ్రామస్తులు విశ్వాసం వ్యక్తం చేయడం లేదు. పది రోజులుగా నీరు లేక అల్లాడుతున్నాం. ముందే పైపు పగిలిందని సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదు. ఇది పూర్తిగా అధికారుల నిర్లక్ష్యం, శాఖల మధ్య సమన్వయ లోపమే" అని ప్రజలు మండిపడుతున్నారు. తక్షణమే తాగునీటి సరఫరా పునరుద్ధరించడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లాస్థాయి ప్రజాప్రతినిధులు, రాష్ట్రస్థాయి పాలకులు స్పందించి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## భద్రతా.. ఏదీ బాధ్యత..?

**- శిరస్త్రానం తలకెక్కడం లేదు**

**ఒంగోలు, ప్రభాతవార్త**

జిల్లాలో ఏటా వందల కొత్త వాహనాలు కొనుగోలు చేస్తున్నారు. వారందరికి డీలర్లు శిరస్రానాలు సైతం అందజేస్తున్నారు. ఆర్టీవో కార్యాలయానికి హెల్మెట్ వేసుకుని వెళ్లి వాహన రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. తరువాత వాటిని అటకెక్కిస్తున్నారు. నిత్యం రోడ్డుపై ప్రమాదకర పరిస్థితుల్లో రాకపోకలు సాగిస్తున్నారు. రవాణా శాఖ లెక్కల ప్రకారం ప్రతి నెల జిల్లాలో సుమారు 3500 ద్విచక్ర వాహనాలు రిజిస్ట్రేషన్ జరుగుతున్నాయి. వీరందరూ కొనుగోలు సందర్భంగా హెల్మెట్ తీసుకుంటున్నా తరువాత ఒకరిద్దరూ తప్ప వీటిని ధరించి వాహనాలు నడపడం లేదు. రవాణా శాఖ అధికారులు హెల్మెట్లతో పాటు లైసెన్సు లేని ద్విచక్ర వాహనదారులకు జరిమానాలు అధికంగానే విధిస్తున్నారు. ద్విచక్ర వాహనంపై హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే వెయ్యి రూపాయలు జరిమాన విధిస్తున్నారు. మార్కెట్లో నాణ్యమైన హెల్మెట్లు వెయ్యి రూపాయల నుంచి దొరుకుతున్నాయి. అంత మొత్తంలో జరిమాన చెల్లించేందుకు సిద్ధపడుతున్నా కొందరు వాహనచోదకులు వీటిని ధరించేందుకు ఇష్టపడటం లేదు. రవాణా శాఖతో పాటు పోలీసులు, డ్రైవింగ్ లైసెన్సులపై అధికంగా జరిమాన విధిస్తున్నారు. దీంతో గతంతో పోల్చుకుంటే డ్రైవింగ్ లైసెన్సు తీసుకునే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. గత ఏడాదిలో సుమారు 5 వేల నుంచి 5500 ల వరకు లైసెన్సులు తీసుకున్నట్లు రవాణా శాఖ లెక్కలు చెప్తున్నాయి. ఇందులో చాలా మంది శిరస్రానం ధరించకుండానే రోడ్లపైకి వస్తున్నారు. ద్విచక్ర వాహన దారుల్లో మార్పు తీసుకువచ్చేందుకు జిల్లా రవాణా శాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారు. తనిఖీల్లో విద్యార్థులు పట్టుబడితే జరిమానాతో పాటు తల్లిదండ్రులను కార్యాలయానికి తీసుకురావాలనే నిబంధన లను కఠినతరం చేశారు. తల్లిదండ్రులను కార్యాలయానికి తీసుకువస్తేనే వాహనాలు ఇస్తామని చెప్పడంతో కౌన్సెలింగ్‌కు హాజరవుతున్నారు. అక్కడ చైతన్యం కల్పిస్తున్నారు.

**- తప్పకుండా ధరించాలి: జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్ సుశీల**

శిరస్రానం ధరించడం ప్రతి ద్విచక్ర వాహనదారుడి బాధ్యత. కొందరు పూర్తి నిష్క్రమించి ప్రమాదాల్లో విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు. కొత్త ద్విచక్ర వాహనం కొనప్పుడు శిరస్రానం ఉచితంగా అందించా లనే నిబంధన ఉంది. వాహనదారుడు మాత్రం దానిని ధరించడం లేదు. తనిఖీల్లో పట్టుబడిన విద్యార్థు లకు కౌన్సెలింగ్ ఇచ్చి లైసెన్సు లేని వారితో దరఖాస్తు చేయిస్తున్నామని డీటీ సుశీల అన్నారు.

## విద్యార్థులకు ఆటవస్తువులు అందజేసిన పూర్వవిద్యార్థి

**ఉలవపాడు జనవరి 6 ప్రభాతవార్త:**



మండలంలోని చాకిచర్ల జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కొరకు అర్ధవీడు మండలం మొహిద్దీన్ పురం గ్రామానికి చెందిన కందుల విష్ణువర్ధన్ రెడ్డి 5000 రూపాయలు విలువ గల క్రీడాసామాగ్రి బహుకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కావూరి జనార్ధన్ తెలియజేశారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులుకు ఓల్డ్ స్టూడెంట్ అయిన విష్ణువర్ధన్ రెడ్డి తన గురువు పనిచేసే పాఠశాల క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడాసామాగ్రిని బహుకరించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా పాఠశా లప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ రాయి వెంకట సుధాకర్, ఉపాధ్యాయ ఉపాధ్యాయే తర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు విష్ణువర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలి

*- ఉలవపాడు పోలీసుస్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు*

**ఉలవపాడు,జనవరి 6,ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లాలో కందుకూరు సబ్ డివిజన్‌ను కలపటం (విలీనం) ప్రక్రియలో భాగంగా ఉలవపాడు పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును, కేసుల నమోదు, ప్రజలకు అందుతున్న సేవలు, శాంతి భద్రతలను క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి ఉలవపాడు పోలీస్‌స్టేషన్ మంగళవారం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సందర్శించి పోలీస్‌స్టేషన్ ఆవర ణాన్ని, గదులను, రిసెప్షన్ కౌంటర్, స్టేషన్ పరిసరా లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుం టున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్‌స్టేషన్‌లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి తక్షణమే పిర్యదుదారులకు పరిష్కారం అందించాలని, మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, మహిళలు/చిన్నారులపై జరిగే అకృత్యాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ వాడాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పండుగలు, ఉత్స వాల



సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. స్టేషన్ విలీనంతో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా, పోలీస్ సేవలు మరింత వేగవం తంగా,సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదులపై సత్వర స్పందన, కేసుల దర్యాప్తులో నాణ్యత, రికార్డుల నిర్వహణలో స్పష్టత ఉండాలని ఆదేశించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.పోలీస్ స్టేషన్స పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ వెంట ఎస్బి డిఎస్పీ చిరంజీవి, కందుకూరు డిఎస్పీ సిహెచ్. వి. బాలసుబ్రమణ్యం, కందుకూరు సిఐ షైక్ అన్వర్ బాషా, గుడ్లూరు సీఐ జి.మంగారావు, ఉలవపాడు ఎస్సై సుబ్బారావు, గుడ్లూరు ఎస్సై వెంకటరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపట్నం నూతన తహసిల్దారుగా డి. రామానాయుడు

**కొత్తపట్నం, డిసెంబర్ 6 ప్రభాతవార్త**



కొత్తపట్నం మండల నూతన తహసీల్దారుగా డి రామానాయుడు మంగళవారం బాధ్యతల సేకరించడం జరిగింది. ఆయన గతంలో కొత్తపట్నం డిటిగా పనిచేస్తూ ఎఫ్ఏసిపై కొత్తపట్నం తహసిల్దార్‌గా నూతనబాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలియజేశారు. గత తాసిల్దార్‌గా చేసిన కే శాంతి ఆర్డ ఓ ఆఫీస్‌కు కేటాయించినట్లు తెలిపారు.

### చీరాల-చిన్నగంజాం వైన్, బెల్ట్ షాపులలో

# జోరుగా కల్తీ మద్యం విక్రయాలు



*- ప్రాణాలు తీస్తున్న కల్తీ మద్యం, నిద్ర అవస్థలో అధికారులు*
*- వైన్ షాపులు బెల్టు షాపులే కేంద్రంగా విష కల్తీ మద్యం వ్యాపారం*
*- రాత్రి 11 నుండి ఉదయం 11 వరకు విషమద్యం విక్రయాలు*
*- ఎక్సైజ్ మౌనం ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న కల్తీ మద్యం వ్యాపారులు - ప్రజల ప్రాణాలతో చెలగాటం, కల్తీ మద్యం విక్రయాలు జోరు*
*- రాజకీయ ఆశ్రయంతోనే కల్తీ మద్యం దందా ఎవరి కట్నం ఎంత?*

**చీరాల/పర్చూరు జనవరి 4, ప్రభాతవార్త**

చీరాల-చిన్నగంజాం పరిసర ప్రాంతాల్లో కల్తీ మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. వైన్ షాపులు, బెల్ట్ షాపులే కేంద్రం గా మారి పై మూతలు ఓపెన్ చేసి మరీ కల్తీ చేసిన మద్యాన్ని జోరు గా విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల మధ్యలోనే కల్తీ మద్యం మొత్తాన్ని అమ్మేస్తూ, వ్యాపారులు స్వేచ్ఛగా దందా సాగిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ వ్యాపారానికి ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతి ఉన్నట్టుగా వ్యవహారం సాగుతోందని, భారీగా మామూళ్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఈ కల్తీ మద్యం వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు, ప్రాణాపాయం కూడా తలెత్తే పరిస్థితి నెలకొందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినా సంబంధిత అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరించడం వెనుక మర్మం ఏమిటని ప్రశ్నిస్తున్నారు ప్రజా ప్రతి నిధుల అనుచరులే దందా నడిపేది... చీరాలలో ఓ ప్రజా ప్రతి నిధికి అనుచరుడైన బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్ చీరాల చినగంజం లో వైన్ షాపులు నడుపుతూ వాటిలో కల్తీ మద్యాన్ని విక్రయిస్తు న్నారని ఆరోపణలు వెళ్ళు ఎత్తుతున్నాయి. అధికారులకు తెలిసిన ప్పటికీ ఎటువంటి చర్య విచారణ చేయలేని పరిస్థితి అదేవిధంగా చీరాల నుండి చిన్నగంజాం వరకు కల్తీ మద్యం అమ్మకాలు భగ్గుమంటున్నాయి. ప్రభుత్వ నిబంధనలను తుడిచిపెట్టేసి, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి జరుగుతున్న ఈ అక్రమాలు అధికారుల నిశ్శబ్దానికి చక్కటి నిదర్శనంగా మారాయి. చీరాల తీర ప్రాంతాలలో ఉన్న బెల్ట్ షాపుల్లో అధికంగా నకిలీ, కల్తీ మద్యం విక్రయాలు సాగుతున్నాయన్న విషయం అందరికీ తెలిసినప్పటికీ, సంబంధిత అధికారుల నుంచి మాత్రం ఎటువంటి చర్యలు కనిపించడం లేదు. శీలి కోడ్ వ్యవస్థ, మద్యం ట్రాకింగ్ పద్ధతులు అమల్లో ఉన్నప్పటికీ, కల్తీ మద్యం అమ్మకాలు తగ్గక పోగా, మరింత పెరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రి 11 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు దందా కొంతమంది వైన్ షాపులు, బెల్ట్ షాపుల్లో రాత్రి పూట నుంచి ఉదయం వరకు మద్యం అమ్మకాలు సాగుతుండగా, ట్యాగ్ ఉన్న ఒరిజినల్ బాటిళ్లలోనే మూత తీసి సీల్ వేసి నకిలీ మద్యం నింపి విక్రయిస్తున్న దుస్థితి బయట పడుతోంది. ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టి జరుగుతున్న ఈ దందాకు, కొందరు ప్రజాప్రతినిధులు, ప్రభావశీలులు అండగా నిలుస్తున్నారన్న తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. కల్తీ మద్యం విక్రయించే వైన్ షాపులు, బెల్ట్ షాపులపై దాడులు, జరిపి విచారణ చేపట్టాలని లైసెన్స్ రద్దు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడేలా మరియు ప్రజల ఆరోగ్యాలను ప్రమాదంలో పడేసేలా సాగుతున్న ఈ అనధికార కార్యకలాపాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని చీరాల-పర్చూరు నియోజకవర్గ ప్రజలు కల్తీ మద్యం వారి నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు

# కొప్పెరపాడులో పాస్ పుస్తకాల పంపిణీ

**బల్లికురవ, జనవరి 6, ప్రభాతవార్త**



అన్నదాతలకు ఆసరాగా నిలిచేందుకు ప్రభుత్వం రైతన్నలకు రాజముద్రలతో కూడిన పాస్ పుస్తకాలను అందజేయడం జరుగుతుందని తహసీల్దార్ రవి నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని కొప్పెరపాడు గ్రామంలో పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం జవాబు దారి తనంతో రీ సర్వే పూర్తిచేసి, పాస్ పుస్తకాలను రైతులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందని చెప్పారు. గ్రామంలోని 1100 మంది రైతులకు నూతన పాస్ పుస్తకాలు అందజేయడం జరుగుతుందన్నారు. రైతులకు రాజకీయాలతో సంబంధం లేని రాజముద్రతో , ఉన్న పాస్ పుస్తకాల ద్వారా పూర్తిస్థాయిలో లబ్ది చేకూరుతుందన్నారు. భావితరాల రైతుల వారసులకు సైతం ఏ విధమైన సమస్యలకు తావు లేకుండా మహాకూటమి ప్రభుత్వం అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నూతన పాస్ పుస్తకాలు అందజేసే కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో గురవయ్య, రైతులు పాల్గొన్నారు.

## 10 నుండి కొప్పెరపాడులో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

**బల్లికురవ, జనవరి 6, ప్రభాతవార్త**



సంక్రాంతి సంబరాలలో భాగంగా మండలంలోని కొప్పెరపాడులో ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో నాలుగో వార్షిక కబడ్డీ పోటీల నిర్వహణ కొనసాగనుంది. ఈనెల 10వ తేదీ నుండి పోటీలు ప్రారంభం కానున్నాయని, 12వ తేదీతో ఎంట్రీల స్వీకరణ నమోదు కార్యక్రమం ముగుస్తుందని నిర్వహణ కమిటీ తెలియజేసింది. అందుకు సంబంధించిన గోడపత్రికను నిర్వాహకులు మంగళవారం విడుదల చేశారు. పేరు నమోదుకు రూ.500 ఎంట్రీ ఫీజు చెల్లించి తమ జట్ల పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మొదటి బహుమతి రూ.15,116లను ఎర్ర ముసలయ్య అందజేస్తుండగా, రెండవ బహుమతి రూ.10,116లను ఎంపీటీసీ గుంజి జీవరత్నం అందజేస్తున్నారు. తృతీయ బహుమతి రూ.7,116లను కొంచెపు ఏడుకొండలు, నాలుగో బహుమతి రూ.3,116లను పందిరి శ్రీనివాసరావులు అందజేయనున్నారు. మరిన్ని వివరాల కోసం 7095882292, 9494899882 నంబర్లను సంప్రదించాలన్నారు.

### మండలంలో చోటుచేసుకున్న హత్య, ఆత్మహత్యలపై క్లూస్ టీం ఆరా

**- మంగళవారం హత్య స్థలంలో క్లూస్ టీం పరిశీలన**

**వెలిగండ్ల, జనవరి 5, ప్రభాతవార్త**

వెలిగండ్ల మండలం కట్టకిందపల్లి గ్రామంలో వివాహితను కొట్టి చంపి ఆపై పురుగుల మందు తాగి ఏఆర్ కానిస్టేబుల్ మృతి చెందిన ఘటన విధితమే. ఈ ఘటనలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఘటన జరిగిన ప్రదేశంలో మంగళవారం ఉదయం ఫోరెన్సిక్ ల్యాబ్ క్లూస్ టీమ్ పోలీసులు తనిఖీ చేశారు. సీఐ మాకినేని శ్రీనివాసరావు, ఎస్సై కృష్ణపావని గ్రామంలో పర్యటించి హత్యకు గల కారణాలపై ఆరా తీశారు. సీనావలి, నాగజ్యోతి మృతదేహాలను కనిగిరి ఏరియా ఆసుపత్రిలో శవపరీక్ష చేసి వారి స్వగ్రామాలకు తరలించేందుకు ప్రయత్నించగా నాగజ్యోతి కుటుంబానికి న్యాయం చేయాలని నాగజ్యోతి బంధువులతో పాటు కట్టకిందపల్లి గ్రామస్తులు, కనిగిరి ఏరియా ఆసుపత్రి ఆవరణంలో పోలీసులతో వాగ్వివాదానికి దిగడంతో వారికి న్యాయం చేస్తామని సీఐ శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. సీనావలి గుడిపాటిపల్లిలో గత 3 సంవత్సరాల నుండి పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తూ పరిసర గ్రామాల రైతులతో సాన్నిహిత్యం ఏర్పరచుకొని పంట సాగుకు పెట్టుబడి కోసమని గుడిపాటిపల్లి, కట్టకిందపల్లి సహా పరిసర గ్రామాలలో రైతుల వద్ద నుండి పెద్ద ఎత్తున అప్పులు చేశాడని, సీనావలి మరణంతో అప్పులు ఇచ్చిన రైతులు లబోదిబోమంటున్నారు. నాగజ్యోతి తో పాటు సీనావలి ఇరువురు మరణించడంతో మూడో వ్యక్తి ప్రమేయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# స్వచ్ఛ గ్రామ పంచాయతీలే ప్రభుత్వ లక్ష్యం

**వెలిగండ్ల, జనవరి 6, ప్రభాతవార్త**



మండలంలోని గ్రామ పంచాయతీలో స్వచ్ఛ సంక్రాంతి, స్వచ్ఛ గ్రామ పంచాయతీలే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రెడ్డిగారి గంగాధర్ మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులతో స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ గ్రామ పంచాయతీలే లక్ష్యంగా అధికారులు పని చేయాలన్నారు. పంచాయతీలలో చెత్త కుప్పలు లేకుండా చూడడం చెత్త కుప్పలను తొలగించి డంపింగ్ యార్డులకు తరలించడం చెత్త సంపద కేంద్రాల్లో వర్మి కంపోస్టు తయారీకి తడి చెత్తను వినియోగించి పంచాయతీలకు ఆదాయం చేకూర్చడం ప్రధాన సెంటర్లలో పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించి గ్రామ సభలో చెత్త రహిత పంచాయతీగా ప్రకటించే విధంగా అధికారులు పని చేయాలన్నారు. చెత్త సంపద కేంద్రాల్లో నీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి సదుపాయాలు ఉండే విధంగా పంచాయతీ కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పచ్చదనం ఉండే విధంగా రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటాలన్నారు. పారిశుధ్య క్యాక్రమాల్లో ప్రతిభ కనపరిచిన కార్యదర్శులకు సంక్రాంతి సంబరాల్లో అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ సంక్రాంతి- స్వచ్ఛ గ్రామ పంచాయతీల యొక్క పురోగతి పరిశీలించడానికి డిప్యూటీ ఎంపీడీవోలు జనార్ధన్‌రాజు, రాం ప్రసాద్‌లను నియమించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రెడ్డిగారి గంగాధర్ తెలిపారు.

# రాజముద్రతోనే పట్టాదారు పాస్ పుస్తకాలు

**లింగసముద్రం, జనవరి 6, ప్రభాతవార్త**



మండలంలోని విశ్వనాథపురం గ్రామంలో మంగళవారం తహశీల్దార్ హనుమాయమ్మ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించి, రైతులతో రాజముద్రతో నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం మండలంలో ఈనెల 9వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. మండలంలో మొదటి విడత రీ సర్వే పూర్తయిన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరయ్యాయని తెలిపారు. పట్టాదారు పేరు తండ్రి పేరు చిరునామా వంటి వ్యక్తిగత వివరాలు పాస్ పుస్తకాల్లో పొందుపరిచినట్లు తెలిపారు. సర్వే నెంబరు భూమి విస్తీర్ణం భూమి రకం వంటి వివరాలతో పాటు ముఖ్యంగా పట్టాదారు పాస్ పుస్తకంపై రాజముద్ర క్యూఆర్ కోడ్, తహసీల్దార్ డిజిటల్ సంతకం భూమి యాజమాన్యంపై స్పష్టత ఫోటోగ్రాఫ్ వేలిముద్ర దృవీకరణ సౌకర్యం ఆధార్ మొబైల్ అనుసంధానంతో పాస్ బుక్ ఉంటుందన్నారు. ఈ కేవైసీ సదుపాయాలతో పాటు పాస్‌పుస్తకాలు పంపిణీ చేసే ముందు వెబ్‌ల్యాండ్ వివరాలతో సరిపోల్చనున్నట్లు మీ భూమి మీ హక్కు అని తహసీల్దార్ హనుమాయమ్మ తెలిపారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎం.రమణయ్య, గ్రామ రెవెన్యూ అధికారి మౌనిక, సుబ్బారెడ్డి,నాయకులు ఉన్నం వీరాస్వామి, బొల్లినేని నాగేశ్వరరావు, డీలర్ రమేష్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బొందలపాడులో రీసర్వేకు శ్రీకారం

**- భూవివాదాలు తొలగించి రైతులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**- తహశీల్దార్ కె.చిరంజీవి**

**మార్కాపురం, జనవరి 6, ప్రభాతవార్త**




మండలం లోని బొందలపాడు గ్రామంలో 2645 ఎకరాల భూములకు సంబంధించి రీసర్వే ప్రక్రియను చేపట్టనున్నట్లు తహసీల్దార్ కె చిరంజీవి తెలిపారు. ఈ మేరకు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన రైతులకు పూర్తి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ముందుగానే సంబంధిత రైతులందరికీ నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. అందరి సమక్షంలోనే భూముల కొలతలు చేపడతామని, రైతులు తమ భూములకు సంబంధించిన పాసుపుస్తకాలు, పట్టాదారు పత్రాలతో హాజరు కావాలని సూచించారు. రీసర్వేపై గ్రామస్థుల్లో అవగాహన కల్పించేందుకు గ్రామంలో ర్యాలీ నిర్వహించామని, భూవివాదాలు తొలగించి రైతులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు, మండల సర్వేయర్ సంజీవయ్యతో పాటు ఇతర రెవెన్యూ, సర్వే శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### పామూరు ఎస్సై కట్టా అనూక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సోమిశెట్టి నారాయణ, చిట్టిబాబు

**పామూరు, జనవరి 6, ప్రభాతవార్త**



పామూరు మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కట్టా అనూక్‌ను మంగళవారం పామూరు గ్రామ మాజీ సర్పంచ్ సోమిశెట్టి నారాయణ, బహుజన సమాజ్ పార్టీ స్టేట్ కో ఆర్డినేటర్ చిట్టిబాబు మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ పామూరు పట్టణంలో ప్రధానమైన సమస్య ట్రాఫిక్ సమస్య అని, ట్రాఫిక్‌పై దృష్టి సారించాలని ఎస్సై కట్టా అనూక్ ను వారు కోరారు. మొగుళ్లూరి మధు, జనసేన పార్టీ యువ నాయకులు నాని నాయుడు, ప్రవీణ్‌లు ఎస్సైను కలిసిన వారిలో ఉన్నారు.

## భూమిపై రైతుకు సంపూర్ణ హక్కు కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశ్యం

**- రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల**

**మార్కాపురం, జనవరి 6, ప్రభాతవార్త**



రైతుల భూ హక్కులకు చట్టబద్ధమైన భద్రత కల్పించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మీ భూమి-మీ హక్కు కార్యక్రమం మార్కాపురం నియోజకవర్గంలో విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మార్కాపురంజిల్లా,మార్కాపురం మండలం, శివరాంపురం గ్రామ పరిధిలో గల భూములకు సంబంధించి ఆయా రైతులకు రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్‌పుస్తకాలను మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ భూమిపై రైతుకు సంపూర్ణ హక్కు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. భూ వివాదాలకు చెక్ పెట్టేందుకు, రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా రుణాలు, ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఈ పట్టాదారు పాసుపుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ సంస్కరణాత్మక కార్యక్రమం రైతుల జీవితాల్లో భరోసా నింపుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శివరామిరెడ్డి, తహసీల్దార్ కె చిరంజీవి, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు, గ్రామ రెవెన్యూ అధికారి స్వాతి తదితర అధికారులు పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ భూముల సర్వే, రికార్డుల పరిశీలన అనంతరం అర్హులైన రైతులకు మాత్రమే పాసుపుస్తకాలు అందజేస్తున్నామని తెలిపారు. పాసుపుస్తకాలు పొందిన రైతులు ప్రభుత్వానికి,ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ,తమ భూమిపై హక్కు స్పష్టంగా లభించడంతో ఇకపై ఎలాంటి సందేహాలు లేకుండా వ్యవసాయం చేసుకోగలమని ఆనందం వ్యక్తం చేశారు.

### మోడీ ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిసిన దారా నగేష్

**దొనకొండ,జనవరి 6,ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ దొనకొండ మండల అధ్యక్షులు మోడీ ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిసి న్యూ ఇయర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ జై మాదిగ సేవా సంఘం దరిశి నియోజకవర్గ అధ్యక్షులు ధారా నాగేష్ జై మాదిగ సేవా సంఘం ఫౌండర్ కొదమల బెంజమైన్ దొనకొండలో కలవడం జరిగినది

# రైతుల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం

**- రైతులకు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు**

**త్రిపురాంతకం, జనవరి 6, ప్రభాతావార్త**



రైతుల భూ సంబంధమైన పట్టాదారు పాస్ పుస్తకాలు గత ప్రభుత్వం స్వార్ధపూరితంగా వ్యక్తుల ఫోటోలను రైతు పట్టాదారు పాస్ పుస్తకాలపై ముద్రించి రైతుల ప్రయోజనాలకు ఇబ్బంది కలిగించే విధంగా ఉన్న చట్టాన్ని రద్దుచేసి నూతనంగా ప్రభుత్వ రాజముద్రతో రైతు పట్టాదారు పాస్ పుస్తకాలను ముద్రించి మంగళవారం పంపిణీచేశారు. మండలం లోని కంకణాలపల్లె గ్రామంలో ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో రైతు పట్టాదారు పాస్ పుస్తకాలను రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి రైతులకు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతో రైతులకు న్యాయం చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని ఈ క్రమంలోనే మొట్టమొదటిసారిగా గత ప్రభుత్వంలో రైతు పట్టాదారు పాస్ పుస్తకాలపై వ్యక్తుల ఫోటోలను ముద్రించి పంపిణీ చేసిన వైనాన్ని గుర్తుచేసి ఆ విధానాన్ని రద్దుచేసి, రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రలతో పట్టాదారు పాస్ పుస్తకాలను ముద్రించి రైతులకు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. మండలంలో కంకణాలపల్లి గ్రామంలో 2426 పాస్ పుస్తకాలు, మిరియంపల్లిలో 571, దువ్వలిలో 322, రామసముద్రం అలియాస్ మాధవాని పల్లె 150 రైతు పద్దదారు పాసు పుస్తకములను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఈ క్రమంలోనే కంకణాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో రైతులకు అందజేశామని ఆయన అన్నారు. రైతులు ఏ విధంగా కూడా నష్టపోకూడదని రెవెన్యూ పరంగా ఎప్పటికప్పుడు సమస్యలు తెలుసుకుని రైతులకు మేలు చేకూరే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్యలు చేపడుతున్నారని ఎరిక్షన్ బాబు అన్నారు. త్వరలో అన్ని గ్రామాల్లో ప్రతి నెల 9వ తేదీన ఈ కార్యక్రమాలు నిర్వహించి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల రెవెన్యూ తాసిల్దార్ చీరాల కృష్ణమోహన్, డిప్యూటీ తాసిల్దార్ కిరణ్, ఆర్ఐ శ్రీనివాసులు, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షులు మేకల వలరాజు యాదవ్, రైతు సొసైటీ అధ్యక్షులు గుత్త వెంకటనారాయణ, నాగార్జున సాగర్ కాలువ డిస్ట్రిబ్యూట్ కమిటీ చైర్మన్ దేవినేని చలమయ్య, గ్రామ సర్పంచి, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కంది పంటకు రాయితీతో పురుగు మందుల పంపిణీ

**యర్రగొండపాలెం, జనవరి 6, ప్రభాతవార్త**



యర్రగొండపాలెం మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో జాతీయ ఆహార భద్రత, పోషణ మిషన్ క్లస్టర్ డెమోన్స్ట్రేషన్ పథకం కింద సహాయ వ్యవసాయ సంచాలకుల ఆధ్వర్యంలో ఖరీఫ్‌లో కంది పంట సాగు చేసిన 25 మంది ఎస్టీ రైతులకు 20 హెక్టార్లకు 50 శాతం రాయితీపై పురుగు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట రమణ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం కంది పంటను ప్రోత్సహించే దిశలో ఎస్టీ రైతులకు రాయితీపై వివిధ రకాలైనటువంటి పురుగు మందులను అందజేస్తుందని వీటిలో భాగంగా నో వాల్యూరాన్, ఇమామెక్టన్ బెంజో ఎట్, ఫార్ములా 4, కోర్రజెన్, క్లోరోఫైరీపాస్, వంటి ఐదు రకాల పురుగు మందులను 50 శాతం రాయితీపై కంది పంటకు పిచికారి చేయడానికి అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కే.నీరజ, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

### పామూరు ఎస్సై కట్టా అనూక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బైరెడ్డి, దారపనేని

**పామూరు, జనవరి 6, ప్రభాతవార్త**



కనిగిరి నియోజకవర్గం పామూరు మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కట్టా అనూక్‌ను మంగళవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ పామూరు పట్టణంలో ప్రధానమైన సమస్య ట్రాఫిక్ సమస్య అని ట్రాఫిక్‌పై దృష్టి సారించాలని ఎస్సై కట్టా అనూక్‌ను కోరారు. మోపాడు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు మోరబోయిన గిడ్డయ్య యాదవ్, నుచ్చు పొద ఫిషర్ మెన్ కమిటీ మాజీ అధ్యక్షులు కౌలూరి ఖాజా రహంతుల్లా, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు యరసింగు రాయుడు, ఎస్సై కట్టా అనూక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో ఉన్నారు.

## మీ భూమి - మీ హక్కు

**- పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీలో తహశీల్దార్ ఆంజనేయ రెడ్డి**

**గిద్దలూరు, జనవరి 6,ప్రభాతవార్త**



మండలంలోని త్రిపురాపురం గ్రామంలో మీ భూమి - మీ హక్కు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశిల్దార్ ఆంజనేయ రెడ్డి హాజరై, ప్రభుత్వ రాజముద్రతో రూపొందించిన పట్టాదారు పాస్‌పుస్తకాలను అర్హులైన రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశిల్దార్ ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ భూ హక్కులపై రైతులకు స్పష్టత కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. భూమి రికార్డుల శుద్ధీకరణతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు అందుకున్న రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## గిద్దలూరు పట్టణంలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**గిద్దలూరు, జనవరి 6 ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణంలోని టౌన్-1 ఫీడర్ పరిధిలో విద్యుత్ సాంకేతిక మరమత్తులు చేపట్టనున్న నేపథ్యంలో నేడు గురువారం ఉదయం9 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ డిఈఈ బివై శేషగిరిరావు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని గాంధీ బొమ్మసెంటర్, బ్రిటన్ రోడ్, నంద్యాల హైవే, క్లబ్ రోడ్, ఆర్టీసీ బస్టాండ్ ఏరియా, కుమ్మరంకట్ట, పెద్ద మార్కెట్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ సాంకేతిక పనులు పూర్తయ్యాక సరఫరా పునరుద్ధరించబడుతుందని తెలిపారు. వినియోగదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి అధికారులకు, సిబ్బందికి సహకరించవలసిందిగా ఆయన కోరారు.

# దంతరపల్లె గ్రామంలో వ్యక్తి హత్య

**గిద్దలూరు, జనవరి 6,ప్రభాతవార్త**



గిద్దలూరు మండలం దంతరపల్లె గ్రామంలో సారే మేకల హరి అనే వ్యక్తిని అతని భార్యతో పాటు కుటుంబ సభ్యులు కలిసి రాయితో కొట్టి హత్య చేసినట్లు సమాచారం. ఈ ఘటన గ్రామంలో కలకలం రేపింది. స్థానికుల సమాచారం మేరకు కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ దారుణ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. హరిపై రాయితో దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడికానున్నట్లు పోలీసులు తెలిపారు.

## గిద్దలూరు మున్సిపాలిటీలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

**- మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు**

**గిద్దలూరు, జనవరి 6, ప్రభాతవార్త**



గిద్దలూరు మున్సిపాలిటీలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు తెలిపారు. పట్టణంలోని బిలాల్ మసీదు, పొట్టి శ్రీరాములు విగ్రహం, అన్న క్యాంటీన్, సాయి విక్రమ్ కాలేజీ రోడ్డు తదితర ప్రాంతాల్లో మంగళవారం ఉదయం ఆయన పర్యటించి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయా వీధుల్లోని ప్రజలతో కమిషనర్ ముమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వహణలో ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు తెలియజేస్తే తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఈవీ రమణబాబు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు కూడా పాల్గొన్నారు.

### రబీ సీజన్లో సాగు చేసిన పైర్లను ఈ పంటలో నమోదు చేయించుకోవాలి

**- ఏవో రవికుమార్**

**హనుమంతునిపాడు, జనవరి 6, ప్రభాతవార్త**



రబీ 2025 సీజన్లో పంటలను సాగు చేసిన రైతులు తప్పకుండా తమ గ్రామ వ్యవసాయ సహాయకుని ద్వారా ఈ పంట నందు నమోదు చేయించుకోవాలని వేములపాడు గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రవికుమార్ తెలియజేశారు. పంట నమోదుపై గ్రామాలలో విస్తృతంగా అవగాహన కల్పించి ఎటువంటి తప్పులు లేకుండా నమోదు పక్రియ చేయాలని వ్యవసాయశాఖ సిబ్బందికి సూచించారు. పంట నమోదు పక్రియలో పూర్తి పారదర్శకతతో పాటు రైతులను భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో ఈ సీజన్ ఈ పంట నమోదు పక్రియలో కొన్ని మార్పులతో రైతులకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఇందులో భాగంగా పంట నమోదు చేసే షెడ్యూల్ ప్రకారం, ఆయా రైతులకు రెండు రోజుల ముందుగానే వారి మొబైల్ నెంబర్‌కు ఎస్ఎంఎస్ ద్వారా గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ పంట కోసం పొలాలకు వచ్చే తేదీ సమాచారం తెలుస్తుందన్నారు. అలాగే పంట నమోదు పూర్తి అయిన తర్వాత వాటి వివరాల దృవీకరణ కోసం రైతులకు ఈ పంట లింక్‌తో కూడిన రెండవ ఎస్ఎంఎస్ వెళ్తుందన్నారు. పంటనమోదు వివరాలలో ఏమైనా తప్పులు ఉన్నట్లయితే ఆన్‌లైన్ గ్రీవెన్స్ నందు రైతులు వివరాలను తెలియజేయవచ్చున్నారు. పంటల వివరాల దృవీకరణ అనంతరం మూడవ సారి రైతులకు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం వెళ్తుందని తెలిపారు. ప్రస్తుతం మినుము, అలసంద పంటుల కోతకు సిద్దంగా ఉన్నాయి. కాబట్టి రైతులు త్వరగా షెడ్యూల్ ప్రకారం పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

**- అభివృద్ధిని చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు**

**- కొత్త పాస్ పుస్తకాల పంపిణీ సభలో ఎమ్మెల్యే కందుల**

**పొదిలి, జనవరి 6, ప్రభాతవార్త**





రైతులకు అండగా వారి శ్రేయస్సుకు పాటుపడేది కూటమి ప్రభుత్వం అని వైసీపీ నాయకులు వక్రబుద్ధి మార్చుకోవాలని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కొనకనమిట్ల మండలం ఇరసలగుండం, నాగంపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన మీ భూమి మీ కోసం సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైసీపీ నాయకులు ప్రజల్లో కనుమరుగైపోతామన్నఆలోచనతో సంబంధం లేని విషయాలను మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. గత ఐదేళ్ల వైసీపీ నాయకులు ఏమైనా అభివృద్ధి చేశారా అని ప్రశ్నించారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే ప్రారంభించడం హాస్యాస్పదం అన్నారు. రైతుల ఇళ్ల ముందుకే వెళ్లి కావాల్సిన పనిముట్లు విత్తనాలు, ఎరువులు సరఫరా చేస్తున్నారని తెలిపారు. 2014లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతులకు 90 శాతం సబ్సిడీపై డ్రిప్ అందజేస్తే వైసీపీ పాలనలో దాన్ని పూర్తిగా విస్మరించి పథకాన్ని తీసేశారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పాస్ పుస్తకాల్లో సీఎం ఫోటోలు పెట్టారని, హద్దురాళ్లకు కూడాఆయన ఫోటో వేసుకున్నారని, ఆ భూములపై రైతులకు హక్కు లేకుండా చేశారని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మార్కాపురం జిల్లా చేసి నిరూపించారన్నారు. వైసీపీ నాయకులు జిల్లా ఏర్పాటుపై హేళన చేయడం సరికాదన్నారు. ప్రజలకు చేరువుగా పాలనఅందించే కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. రిలయన్స్ కంపెనీ ద్వారా 300 మంది నిరుద్యోగులకు మండలంలో ఉపాధి లభిస్తుందన్నాఉ. ఇరుసల గుండం గ్రామానికి సాగర్ నీరు, ఎస్సీలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి మాజీ టీడీపీ మండల కన్వీనర్ వరికూటి రామిరెడ్డి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే కందుల సానుకూలంగా స్పందించారు. తహసీల్దార్ సురేష్‌కు అనువైన భూములను గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పొదిలి ఏఎంసీ చైర్మన్ సయ్యద్ ఇమాంస, తహసీల్దార్ ఏ.సురేష్, ఏవో ప్రకాష్‌రావు, సర్పంచ్‌లు గోపిరెడ్డి ఓబుల్‌రెడ్డి, పెరికే సుఖదేవ్, మాజీ టీడీపీ కన్వీనర్ కనకం నరసింహారావు, వెలుగొండ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందురు కాశిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కే.నాసరయ్య, మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి, నాయకులు మువ్వా కాటంరాజు, మండల టీడీపీ ఉపాధ్యక్షులు కోనంకి సాల్మన్, డి.బలరామిరెడ్డి, బి.కృష్ణారెడ్డి, ఆర్ఐ శ్రీనివాసరావు, నాగంపల్లిలో జరిగిన సభలో చిన్నారికట్ల సింగిల్ విండో అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, మండల మాజీ కన్వీనర్ తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వివిధ శఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రోన్ టెక్నాలజీస్ వర్క్‌షాపు

**దర్శి, జనవరి 6, ప్రభాతవార్త**



ప్రభుత్వ డిగ్రీకళాశాల దర్శిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల గుంతకల్ సహకారంతో నిర్వహిస్తున్న డ్రోన్ టెక్నాలజీస్ వర్క్‌షాపు రెండో రోజు కొనసాగింది. ఏరియస్ ఆగ్రోలిమిటెడ్ ప్రతినిధులు బి.ప్రతాప్, జే.ప్రవీణ్ బృందంఎంపికైన 50 మంది విద్యార్థులకు డ్రోన్‌ల వినియోగం, భద్రతా మార్గదర్శకాలు, వ్యవసాయ అనువర్తనాలపై ప్రాయోగిక శిక్షణ అందించారు. ఈ ఐదు రోజుల కార్యక్రమం జనవరి 5-9 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ వర్క్ షాపు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవీ కవిత మార్గదర్శకత్వంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కే.ప్రభుదాసు ఆధ్వర్యంలో డాక్టర్ కే.నరేష్ కుమార్, సీహెచ్ ప్రవీణా, కే.రవీంద్ర, డాక్టర్ ఏ,నగేష్ సమన్వయంతో కొనసాగుతోంది.

## ఉపాధ్యాయ ఉద్యమానికి కొత్త ఊపిరి

**- ఏపీటీఎఫ్ మార్కాపురం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక**

**మార్కాపురం, జనవరి 6, ప్రభాతవార్త**



మార్కాపురం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఏపీటీఎఫ్ జిల్లా సమావేశంలో మార్కాపురం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. రాష్ట్ర కార్యదర్శి కేవిజి కీర్తి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. జిల్లా అధ్యక్షులుగా రాచేటి సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా తొండమల్ల పాండురంగ స్వామి ఎన్నికయ్యారు. సమావేశంలో పాల్గొన్న నేతలు ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, పెండింగ్ డీఏలు విడుదల చేయడంతో పాటు నూతన పీఆర్సీ కమిటీని నియమించి ఇంటీరిమ్ రిలీఫ్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

7_7.qxd 1/6/2026 11:47 PM Page 1



# నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



**నాగులుప్పలపాడు, జనవరి 6, ప్రభాతవార్త**
మండలంలోని చీర్వానుప్పలపాడు పంచాయతీ పరిధిలోని పాత విద్యుత్ స్తంభాలను స్థానిక శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ సహకారంతో యూనిట్ ఇన్‌చార్జి ఆళ్ల నాగార్జున ఆద్వర్యంలో కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కోశాధికారి జాగర్లమూడి వేణుగోపాల్, జాగర్లమూడి హరిబాబు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఆళ్ళ సాంబశివరావు, పొద మురళి, పోలవరపు శ్రీకాంత్, మేడికొండ మురళి, జాగర్లమూడి రాఘవరావు, సుధీర్, పిన్నిక మారుతి, పరిటాల శ్రీనివాసరావు, పిన్నిక మణిదీప్, పొద నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

**మార్టూరు, జనవరి 6, ప్రభాతవార్త**
నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ సందర్భంగా కోలలపూడి గ్రామ పెద్దల సహకారంతో ఈనెల 10న స్థానిక జడ్పీహెచ్ స్కూల్ గ్రౌండ్ నందు రాష్ట్ర స్థాయి కబడ్డీపోటీలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తేదీలోపు టీమ్ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. మొదటి బహుమతి దాత చ్ఛేఓలు హనుమంతరావు రూ.25వేలు, రెండవ బహుమతి దాత తుళ్లూరి సాంబశివరావు రూ.15వేలు, మూడవ బహుమతి దాత దాసరి సుబ్బారావు రూ.10వేలు అందజేయనున్నారు. కమిటీ వారిదే తుది నిర్ణయం అన్నారు. వివరాలకు 9866463614, 9494772768, 8466029366 సంప్రదించాలన్నారు.

# వివేకానందలో ముగ్గుల పోటీలు

**మార్టూరు, జనవరి 6, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన మార్టూరులోని ప్రముఖ విద్యాసంస్థ వివేకానంద నెక్స్ట్ జెన్ ఇంగ్లీషన మీడియం స్కూల్లో ఈనెల 9వ తేదీన సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు డైరక్టర్ వేలూరి కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాలకు ప్రచార పత్రాలను పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరక్టర్ వేలూరి కృష్ణమూర్తి మాట్లాడుతూ గత సంవత్సరం సంక్రాంతి సంబరాల సందర్భంగా జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించామని, దీనికి భారీ స్పందన లభించిందని తెలిపారు. ఈ సంవత్సరం కూడా ఈనెల 9వ తేదీన ముగ్గుల పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రథమ బహుమతిగా రూ.5వేలు(మొదటి కేటగిరి కింద 6,7వ తరగతి విద్యార్థులకు, రెండవ కేటగిరి కింద 8,9,10వ తరగతులకు), ద్వితీయ బహుమతిగా రూ.3వేలు(రెండు కేటగిరిలు), తృతీయ బహుమతిగా రూ.2వేలు నగదు(రెండు కేటగిరిలు) అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు 8వ తేదీ లోపు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చుని, ఫోన్ నెంబరు 6305950470, 9014511070లను సంప్రదించాలని డైరక్టర్ వేలూరి కృష్ణమూర్తి సూచించారు.

# అమ్మ ఆశ్రమానికి గ్యాస్ స్టవ్ బహుకరణ



**మార్టూరు, జనవరి 6, ప్రభాతవార్త**
చీరాల వాస్తవ్యులు కి.శే మంగళాపురం బాబురావు ధర్మపత్ని వరలక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు అజయ్‌బాబు సుధీర్‌బాబు మార్టూరు అమ్మ ఆశ్రమంనకు నాలుగు పొయ్యిలు గల గ్యాస్ స్టవ్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ కొండిపర్తి రాజశేఖర్ పాల్గొని అమ్మ ఆశ్రమం ద్వారా గుంటుపల్లి చందు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడి అభినందించారు. ఆశ్రమానికి మేము ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. దూర ప్రాంతం నుండి ఇక్కడికి వచ్చి వృద్ధులకు ప్రతి రోజు జరుగుతున్న అన్నదానానికి గ్యాస్ స్టవ్ అందించిన దాతలకు ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

# గుంటూరు ఛానల్ భూ సేకరణ సర్వే వేగవంతం



**మార్టూరు, జనవరి 6, ప్రభాతవార్త**
గుంటూరు ఛానల్ పొడిగింపు పనుల్లో భాగంగా మంగళవారం భూసేకరణకు సర్వే ప్రక్రియ చేపట్టారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద కుమార్ ఆదేశాల మేరకు రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ల్యాండ్ సర్వే బృందం సర్వే నిర్వహించారు. గుంటూరు ఛానల్ పొడిగింపునకు పర్చూరు నియోజకవర్గంలో 51 ఎకరాల భూసేకరణ చేపట్టాల్సి ఉంది. దీంతో అధికారులు సర్వే పనిలో నిమగ్నమయ్యారు. గుంటూరు ఛానల్ పనులు వేగంగా ప్రారంభం కానున్నాయని అధికారులు పేర్కొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో పూరీలు దగ్ధం

## - సుమారు రెండు లక్షల ఆస్తి నష్టం





**పుల్లలచెరువు, జనవరి 6, ప్రభాతవార్త**
విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా చెలరేగిన మంటలకు పూరీల్లు కాలిపోయిన సంఘటన మండలంలోని తెల్లగట్ల గ్రామంలో సోమవారం జరిగింది. బాధితులు పేరిపోగు లూకయ్య తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లగట్ల గ్రామానికి చెందిన పేరిపోగు లూకయ్య తన ఇంట్లో కుటుంబ సభ్యులతో గాఢ నిద్రలో ఉన్న సమయంలో సోమవారం అర్ధరాత్రి సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించింది. ఇంటిలో మంటలు మండుతూ పెద్ద ఎత్తున పొగలు వ్యాపించడంతో గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటీన బయటికి పరుగులు తీశారు. దీంతో పెద్దగా కేకలు వేయగా పక్కింటి వాళ్ళు ఇంకా కొందరు వచ్చి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించగా మంటలం సద్దుమనగడంతో ఇంటి యజమాని ఊపిరి పీల్చుకున్నారు. అయినప్పటికి కుటుంబ ఖర్చులకని 50 వేలు రూ.నగదు ఒక డబుల్ కాట్ మంచం కట్టుకునే బట్టలు ఓ బీర్వ తదితర నిత్యవసర వస్తువులు కాలిపోయాయని వారు తెలిపారు. దీంతో సుమారు రెండు లక్షల రూపాయలు నష్టం వాటిల్లినట్లు వారు తెలిపారు. కాబట్టి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆ కుటుంబం తరుపున గ్రామ పెద్దలు కోరారు.

# ఎడ్ల పందాల స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే తాటిపర్తి





**పుల్లలచెరువు, జనవరి 6, ప్రభాతవార్త**
మరో కొద్ది రోజుల్లో సంక్రాంతి పండుగ దగ్గర పడుతున్న నేపథ్యంలో అంబరాన్ని అంటిన సంబరాలుగా వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ ఎడ్ల పందేలు జరుగనున్నాయి. అందులో భాగంగా ఆయన మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన యర్రగొండపాలెం పట్టణంలో గల పుల్లలచెరువు రోడ్డులోని పార్కు వద్ద ఉన్న ఎడ్ల పందాల కొరకై ఏర్పాటు చేయబడిన స్థలాన్ని ఆయన తన పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఎడ్ల పందాలు పోటీలను వీక్షించేందుకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఆటంకాలు ఇబ్బందులు కలగకుండా ఉండాలనిఆయన తనపార్టీ నాయకులకు సూచించారు. పందేల కోసం వచ్చిన ఎడ్లు వాటి యజమానులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా సౌకర్యాలు కల్పించాలని ఆయన వారికి తెలిపారు. ఇంకా పందాలు వీక్షించేందుకు వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా మరీ ముఖ్యంగా మహిళలకు ప్రత్యేకంగా గ్యాలరీలు ఏర్పాటు చేయాలని ఆయన వారికి సూచించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే



**లింగసముద్రం, జనవరి 6, ప్రభాతవార్త**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రమేష్ అధ్యక్షతన ఆశాడే కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా సమీక్ష సమావేశం జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలపై సాధించాల్సిన ప్రగతి గురించి, ఆన్‌లైన్ అప్లికేషన్ గురించి తగు సూచనలు సలహాలు సిబ్బందికి సూచించారు. రిచ్ పోర్టల్ 2.0పై గర్భవతులను తప్పనిసరిగా 12 వారాలలో గుర్తించి అభ ఐడిలో లింక్ చేయాలని ఆదేశించారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాలు దర్శించుకున్న ఎమ్మెల్యే

## - కందుకూరు ప్రగతిని ఆకాంక్షిస్తూ పూజలు



**కందుకూరు జనవరి 6 ప్రభాతవార్త**
కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం కుటుంబసమేతంగా తిరుపతి, కాణిపాకం పుణ్యక్షేత్రాలను సందర్శించారు. తిరుమలలో శ్రీవెంకటేశ్వరస్వామివారిని, చిత్తూరు జిల్లా కాణిపాకంలో వరసిద్ధవినాయకస్వామిని సంప్రదాయదుస్తులతో ఎమ్మెల్యే ఆయన సతీమణి సౌజన్య, కుమారులుఅవినాష్, సందీప్‌లుతో కలిసిదర్శించుకున్నారు. కందుకూరు నియోజకవర్గప్రజలపై శ్రీనివాసుడి, వినాయకుని చల్లని చూపులు ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత ప్రగతిని సాధించాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. కాణిపాకంలో దర్శనం అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఆలయ పండితులు ఆశీర్వాదాలు, తీర్థ ప్రసాదాల అందచేశారు. స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. మార్గమద్యంలో రేణిగుంట విమానాశ్రయంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిశారు. కందుకూరు నియోజవర్గంలో దేవాలయాల అభివృద్ధిపై ఆయనతో చర్చించారు. కొత్తగా నిర్మించాల్సిన దేవాలయాల ప్రతిపాదనలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అక్కడే ఉన్న తిరుపతి కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లును ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పరిచయం చేసుకుని మాట్లాడారు.

# శాంతిభద్రలపై నిఘా ఉంచాలి - నేరనియంత్రణ చేపట్టండి

## - కందుకూరు నియోజకవర్గంలో ఎస్పీ పర్యటన



**కందుకూరు జనవరి 6 ప్రభాతవార్త**
శాంతి భద్రతల విషయంలో గట్టి నిఘాఉంచాలని ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఐపీఎస్.పోలీసు అధికారులకు సూచించారు. అదే విధంగా నేర నియంత్రణకు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు సహకరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఇటీవల కందుకూరు డివిజన్ ప్రకాశం జిల్లాలో కలిసిన నేపద్యంలో ఆయన మంగళవారం కందుకూరు నియోజకవర్గంలోని ఉలవపాడు, గడ్లూరు ప్రాంతాలలో పర్యటించారు. ఉలవపాడు పోలీస్ స్టేషన్ సందర్శించారు. పోలీస్‌స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును, కేసులనమోదు, ప్రజలకు అందుతున్న సేవలు, శాంతి భద్రతల నిర్వహణా తీరుతెన్నులను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. శాంతి భద్రతల నిమిత్తం చేపట్టాల్సిన పలు సలహాలు సూచనలు చేశారు. అసాంఘికశక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళల భద్రతనిమిత్తం పటిష్టమైనచర్యలు చేపట్టాలన్నారు. రోడ్డుభద్రతపై వాహనచోదకులుకు వాహనదారులుకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ సేవలు మరింత వేగవంతంగా, సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. మహిళల భద్రతపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు, చిన్నారులపై జరిగే అకృత్యాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అసాంఘిక శక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ వాడాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలు పాటించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం గుడ్లూరు మండలం రామాయపట్నం పోర్ట్, ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ప్రాంతాన్ని పరిశీలించారు. నిర్మాణ ప్రాంతాల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి డిఎస్పీ చిరంజీవి, కందుకూరు డిఎస్పీ సిహెచ్.వి.బాలసుబ్రహ్మణ్యం, కందుకూరు సిఐ షేక్ అన్వర్‌బాషా, గుడ్లూరు సీఐ జి.మంగారావు, ఉలవపాడు ఎస్సై సుబ్బారావు, గుడ్లూరు ఎస్సై వెంకటరావు మరియు సిబ్బంది ఉన్నారు.

# అంగన్‌వాడీల పనితీరు అధ్వానం

## - అజమాయిషీ లోపభూయిష్టం





**కందుకూరు జనవరి 6 ప్రభాతవార్త**
కందుకూరు పట్టణంలో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు అధ్వానంగా ఉంది. నిర్వహణ లోపభూయిష్టంగా ఉంది. మంగళవారం పట్టణంలోని పలు కేంద్రాల పనితీరును వార్త ప్రతినిదిఉదయం10గం॥ల నుంచి మద్యాహ్నం 21గం॥లోపు పరిశీలించగా వివరాలు ఇలా ఉన్నాయి. ఒకరిద్దరు పిల్లలు, అరకొర వసతులుతో కాలం గడుపుతున్నాయి. నమోదైన పిల్లలకు హాజరైన పిల్లలకు పొంతనలేదు. నూతనంగా అందచేసిన స్టవ్‌లు వినియోగించడం లేదు. పలువురు సిబ్బంది సమయపాలన పాటించడంలేదు. కొన్ని కేంద్రాలలో ఒకరిద్దరు పిల్లలుండగా కొన్నిసెంటర్‌లలో అసలు పిల్లలే లేరు. విజయనగర్ కాలనీలో 10మంది, బలిజపాలెం49వ కేంద్రంలో 5గురు, 50వ నంబరు కేంద్రంలో 1ఒకరు, సింహాద్రి నగర్‌లోని 47లో ఇద్దరు, 44వ కేంద్రంలో 8మంది, సాయినగర్‌లోని 60వ కేంద్రంలో 11మంది ఉన్నారు. గుర్రంవారిపాలెం ఒక కేంద్రంలో పిల్లలు హాజరుకాలేదు. అదేవిధంగా కొండముడుసుపాలెంలోని 4 కేంద్రాలలో పిల్లలు లేరు. టీచర్లు లేరు. ఒక కేంద్రంలో మాత్రం 7గరు ఉన్నారు. ఆయాలే మాత్రమే ఉన్నారు. వర్కర్లు మీటింగుకి వెళ్లినట్లు ఆయాలు తెలిపారు. అయితే వివిద పనుల కారణంగా పిల్లలు రావడం లేదని సిబ్బంది చెప్తున్నారు. మాతాశిశుసంక్షేమం నిమిత్తం ఈ కేంద్రాల ద్వారా ప్రభుత్వం కోట్లాదిరూపాయలు వెచ్చిస్తుంది.

### నిర్వహణ లోపభూయిష్టం :

అంగన్‌వాడీకేంద్రాల నిర్వహణ లోపభూయిష్టంగా ఉంది. ప్రాజక్టుస్థాయిలో సీడీపీవోలు, జిల్లా స్థాయిలో పీడీలు అశ్రద్ధ, నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వసొమ్ము దుర్వినియోగం అవుతుంది. ప్రాజక్టులో దాదాపు 160కేంద్రాలు ఉన్నాయి. పలువురు సిబ్బంది, సూపర్‌వైజర్ల స్వార్థం కారణంగా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం పక్కదారిపడుతుందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దాదాపు 80శాతం కేంద్రాలలో 10-12మంది పిల్లలతో కాలం గడుపుతున్నారు. వీటి నిర్వహణ నిమిత్తం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. దాదాపు ఆయా కేంద్రాల పరిధిలో పిల్లలు లేరు. దీంతో పిల్లల కోసం అంగన్‌వాడీ సిబ్బందిపై అధికారులు వత్తిడిచేస్తున్నారు. లేని పిల్లలను ఎక్కడ నుంచి తేవాలని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. పిల్లలు తక్కువగా ఉన్న కేంద్రాలను సమీప కేంద్రాలలో విలీనం చేయాల్సిందిగా పలువురు సూచిస్తున్నారు. అర్హులైన సిబ్బందికి ప్రత్యామ్నయం ఏర్పాటు చేయాలని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆ దిశగా ఆలోచించాల్సిన ఉన్నతాధికారులు మొక్కుబడిగా కాలయాపన చేయడం సమంజసం కాదని పలువురు వివరిస్తున్నారు.

# మంత్రి గొట్టిపాటికి ధన్యవాదాలు తెలిపిన పంగులూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది



**జె. పంగులూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త**
2025 సంవత్సరంలో పంగులూరు ఉన్నత పాఠశాలో పలురకాల అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు, అధ్యాపకుల బృందం ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలోని స్థానిక పంగులూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన విద్యాశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మంగళవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ 2025 సంవత్సరం సెప్టెంబర్ మూడవ తేదీన పంగులూరు ఉన్నత పాఠశాలలో మన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చే సైకిల్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఆరోజున మంత్రి గొట్టిపాటి ఇచ్చిన హామీల మేరకు పంగులూరు ఉన్నత పాఠశాలలో భోజనశాల కొరకు మరియు అదనపు తరగతి గది కొరకు 50 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేస్తూ జిల్లా పరిషత్ సీపీలోకి ఉత్తర్వులు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా పంగులూరు ఉన్నత పాఠశాలకు భోజనశాల మరియు అదనపు తరగతి గది మంజూరు చేయించిన ప్రియతమ విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రుల కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు.

# మహిళా కార్మికులకు సామగ్రి అందజేత



**సింగరాయకొండ,జనవరి 6,ప్రభాతవార్త**
మహిళలు అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించాలని న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు అన్నారు. సార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న ష్రింప్ సినర్జీ ప్రాజెక్ట్ లో భాగంగా మంగళవారం మండలంలోని పాకల పల్లెపాలెం గ్రామానికి చెందిన రొయ్యల కంపెనీలోని మహిళా కార్మికులకు ఉపయోగకరమైన సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 18 మంది మహిళా కార్మికులకు రూ.50 వేల విలువైన వల తాళ్లు, గిన్నెలు, మందులు తదితర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా పంతగాని మాట్లాడుతూ మహిళల జీవనోపాధి హక్కులు భద్రతతో పాటు గౌరవంతో ఉండాలని, స్వచ్ఛంద సంస్థల సహకారం మహిళలను ఆత్మనిర్భరులుగా మారుస్తోందని వెంకటేశ్వర్లు తెలిపారు. ముఖ్య అతిథి రమేష్ మాట్లాడుతూ, కోస్తా తీర ప్రాంత మహిళా కార్మికుల అవసరాలను గుర్తించి సామగ్రి అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ సుబ్బారావు, సార్డ్స్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన నాయకులు

**సీఎస్‌పురం, జనవరి 6, ప్రభాతవార్త**
మండలంలోని డీజీపేట గ్రామంలో నిర్వహించే సంక్రాంతి సంబరాలలో పాల్గొనాలని కోరుతూ డీజీపేట టీడీపీ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఆహ్వానించారు. డీజీపేట మాజీ ఎంపీటీసీ గోదాసు జయరాములు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని కలిశారు. క్రికెట్ పోటీలు, చెక్కభజన పోటీలు, కోలాటం పోటీలు, ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, ఉట్టి కొట్టుట, లెమన్ స్పూన్, ట్రాక్టర్ రివర్స్, స్లో బైక్ లింక్, టగ్ ఆఫ్ వార్ తదితర పోటీలు నిర్వహిస్తున్నామని ఈ వేడుకలలో పాల్గొనాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ ఎంపీటీసీ గోదాసు జయరాములు, నన్నసాని మహాలక్ష్మయ్య, గంజరపల్లి వెంకటేశ్వర్లు(టీచర్), షేక్ అబ్దుల్ ఖాదర్, కువారపు ఏసురత్నం, షేక్ ఖలీమ్, దుద్దెల కేశవరావ్(ఆర్ఎంపీ డాక్టర్), ఉర్లగంటి శ్రీనివాసులు, అన్నెబోయిన తిరుపతయ్య, సంగతల సుబబయ్య, ఆలూరి మల్లిఖార్జునలు ఉన్నారు.

# నల్లగుంట్ల గూడెంలో పొలం పిలుస్తోంది



**పెద్దదోర్నాల, జనవరి 6, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండలంలోని నల్లగుంట్ల, నల్లగుంట్ల గూడెం గ్రామాలలో వ్యవసాయశాఖ వారు మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామంలో సాగు చేసిన మొక్క జొన్న పంటను సందర్శించి రైతులకు ఎరువుల యాజమాన్యం, నానో యూరియా, నానో డీఏపీ ఉపయోగం, సూక్ష్మ పోషకాల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న పథకాల గురించి వివరించారు. అలాగే మొక్క జొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు మోసులలో క్యాబోఫయురాన్ గుళికలు వేయాలని, వేప గింజల కషాయం పిచికారి చేయాలని తెలిపారు. రబీ కాలంలో సాగు చేసిన ప్రతి పంటను ఈ పంట డిజిటల్ క్రాప్ సర్వే గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా నమోదు చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు.

# కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ



**కొమరోలు, జనవరి 6, ప్రభాతవార్త**
మండలంలోని జి మొరవాయిపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన 87పట్టాదారు పాస్ పుస్తకాలను తహసిల్దార్ డి భాగ్యలక్ష్మి మంగళవారం పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 2వ తేదీ నుండి జనవరి 9వ తేదీ వరకు అందరూ పట్టాదారులకు ఈకేవైసీ ద్వారా పంపిణీ చేయబడుతుందని తెలిపారు. జి మోరాయి పల్లి గ్రామానికి ఆంధ్రప్రదేశ్ రాజముద్రతో మంజూరైన 87కొత్త పట్టాదారు పాసుపుస్తకములు గ్రామ సచివాలయం నందు గ్రామ సర్పంచి, రాజకీయ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, రైతుల సమక్షంలో పంపిణీ చేశారు.

## పాస్ పుస్తకాలతో వ్యక్తిగతంగా ప్రభుత్వ పరంగా లబ్ధి పొందవచ్చు




**రాచర్ల, జనవరి 6, ప్రభాతవార్త**
పాస్ పుస్తకాలతో వ్యక్తిగతంగా ప్రభుత్వపరంగా లబ్ధి పొందవచ్చని ఒంగోలు పార్లమెంట్ కమిటీ సభ్యులు అంబవరం శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోనిఅనుమలవీడు గ్రామంలో మంగళవారం ఆయన రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. వైసిపి ప్రభుత్వం ఇచ్చిన పాస్ పుస్తకాలకు జగన్ బొమ్మ ఉండడం కరెక్ట్ కాదని చంద్రబాబు ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే జగన్ బొమ్మ ఉన్న పాస్ పుస్తకాలను రద్దుచేసి కొత్త పాస్ పుస్తకాలు రాజముద్రతో అందించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. రాజముద్ర పుస్తకాలతో మన భూమికి మనమే హక్కుదారులమని అన్నారు. ప్రస్తుత పాస్ పుస్తకాలతో వ్యక్తిగతంగా ప్రభుత్వ పరంగా లబ్ధి పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు, సర్పంచ్ పల్నాటి లతీఫ్, విఆర్ఓ బి కిషోర్ కుమార్, పిఎస్ పీ గణేష్, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు నల్లబోతుల శ్రీనివాసులు, యామ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# తెగుళ్ళ నివారణకు సూచనలు పాటించాలి



**రాచర్ల, జనవరి 6, ప్రభాతవార్త**
రైతులు పంటలకు సోకే తెగుళ్ళను నివారించుకునేందుకు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని వ్యవసాయశాఖ ఏవో షేక్ మహబూబ్ బాషా అన్నారు. మండలంలోని జెపిచెరువు గ్రామంలో మంగళవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా అధికంగా వాడడం వల్ల నష్టం తప్ప లాభం ఉండదని రైతులు గ్రహించాలన్నారు. మొక్కజొన్నను కత్తెర పురుగు ఆశించే ప్రమాదం ఉందని, రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పంటలను పరిశీలించి సాగుపై రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అసిస్టెంట్ యు వి రమణ రైతులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాచర్ల, జనవరి 6 ప్రభాతవార్త**
విద్యుత్ మరమ్మత్తుల కారణంగా మండలంలో నేడు బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ డిఈఈ బి శేషగిరిరావు తెలిపారు. జెపి చెరువు 33 / 11లో గల 11కెవి పరిధిలో ఉన్న గ్రామాలకు ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## మద్దిపాడు ఎంపీపీ అరుణ కోటిరెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి నాగార్జున



**సంతనూతలపాడు, జనవరి 6, ప్రభాతవార్త**
మద్దిపాడు ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి తండ్రి వాకా వెంకటరామిరెడ్డి ఇటీవల మృతి చెందిన కారణంగా వారి స్వగ్రామమైన మద్దిపాడు మండలం ఇనమనమెల్లూరు గ్రామంలో మంగళవారం నాడు మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్యాక్రమంలో జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి బెజవాడ రాము, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాలడుగు రాజీవ్, వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రటరీ దుడ్డు వినోద్ కుమార్, వైసీపీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు పల్లపాటి అన్వేష్, వైసీపీ నేత గుడ్డపాతల రవి, గడియపూడి సర్పంచ్ బొమ్మల రామాంజనేయులు, మద్దిపాడు మండల ప్రధాన కార్యదర్శి నాదెండ్ల మహేష్, వైసీపీ నాయకులు పోలినేని వెంకటరావు, ఆకుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రాజముద్రలతో చిలకపాడులో నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**సంతనూతలపాడు, జనవరి6, ప్రభాతవార్త**
మండలం చిలకపాడు గ్రామంలో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో రైతులకు రీ సర్వే తదుపరి ప్రభుత్వ రాజముద్రలతో నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను సంతనూతలపాడు తహశీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి, చిలకపాడుసర్పంచ్ బొల్లినేనికోమలి మధుసూదన్‌రావు తదితరులు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా చిలకపాడు గ్రామానికి 900 నూతన రాజముద్రలతో కలిగి ఉన్న పట్టా దారు పాస్ పుస్తకాలను మంజూరు చేయగా ఇందులో భాగంగా మొదటి రోజున మంగళవారం నాడు 50 నూతన పట్టాదారుపాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. రైతులు దీనిని సద్వినియోగపరుచుకోవాలని తహసీల్దార్ నారాయణరెడ్డి కోరారు. ఈ కార్యక్రమాన్ని చిలకపాడు వీఆర్వో కే.హనుమంతరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎన్.మాబు సుభాని, గ్రామ సర్వేయర్ బెజవాడ బ్రహ్మేంద్ర, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# నల్లమడుగులలో 14 నుంచి బాల్ బ్యాట్మింటన్ పోటీలు

**సీఎస్‌పుం, జనవరి 6, ప్రభాతవార్త**
సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని నల్లమడుగుల గ్రామంలో ఈనెల 14 నుంచి 16వరకు బాల్ బ్యాట్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ పోటీలలో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు రూ.15వేలు, రూ.10వేలు, రూ.5వేలు, ట్రోఫీలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈనెల 12వ తేదీ లోపు రూ.500లతో ప్రవేశ రుసుం చెల్లించి తమజట్టు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 9850030771, 9492717013 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. క్రీడాకారులకు భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు.

# ఆదార్ నమోదు క్యాంపు ప్రారంభం

**పొదిలి, జనవరి 6, ప్రభాతవార్త**
మండలంలోని గొట్లగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 5వ తేదీ నుంచి ఆదార్ నమోదు కేంద్రం ప్రారంభమైందని ఎంపీడీవో ఈశ్వరమ్మ తెలిపారు. 7న నాగంపల్లి ఉన్నత పాఠశాలలో, 8న తువ్వపాడు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో, 9న పేరారెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఆదార్ నమోదు కోసం ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఘనంగా దద్దాల జ్ఞాన్ క్రిత్విక్ యాదవ్ జన్మదిన వేడుకలు

- పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్
- 20 మంది చిరు వ్యాపారులకు తోపుడు బండ్ల పంపిణీ
- చిన్నారిని ఆశీర్వదించిన వైఎస్సార్‌సీపీ నాయకులు




**కనిగిరి, జనవరి 6 ,ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ తనయుడు దద్దాల జ్ఞాన్ క్రిత్విక్ యాదవ్ మూడవ జన్మదిన వేడుకలు కనిగిరి పట్టణంలోని పార్టీకార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి జ్ఞాన్‌క్రిత్విక్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారి జ్ఞాన్‌క్రిత్విక్ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూఏళ్ల వర్ధిల్లాలనినాయకులు ఆశీర్వదించారు .తన కుమారుడి జన్మదినాన్ని పురస్కరించుకుని ఇన్‌చార్జి దద్దాలనారాయణయాదవ్ నియోజకవర్గంలోని 20 మంది పేద చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు చిన్నారి జ్ఞాన్ క్రిత్విక్‌ను ఆశీర్వదిస్తూ, తమ జీవనోపాధికి తోడ్పడిన దద్దాల నారాయణ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, కల్లూరి రామిరెడ్డి, గోవపరపు బొర్రారెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, యక్కంటి శ్రీనివాసులరెడ్డి, చింతగుంట్ల సాల్మన్ రాజు,గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పులిశాంతి, డాక్టర్ ఆవులకృష్ణారెడ్డి, పోలక సిద్దారెడ్డి,గూడూరి అబ్రహం లింకన్,సిరువ గోవర్ధన్‌రెడ్డి, ఎలిక నారాయణ, సిగ కృష్ణారావు, కాకర్ల వెంకటేశ్వర్లు, గూడూరి అనిల్‌బాబు, మేకల మాల్యాద్రి, దద్దాల రాములు, బత్తుల మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- 36 మంది లబ్దిదారులకు రూ.18.38 లక్షల ఆర్థిక సాయం
- ప్రజలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు



**కనిగిరి, జనవరి 6, ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవర్గానికి చెందిన పేద, వైద్య సేవలు పొందిన బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం కనిగిరిలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన 36 మంది లబ్దిదారులకు మొత్తం రూ.18,38,922 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. వైద్యచికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఎమ్మెల్యే ఉగ్ర పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా ఉంటామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన మండల వైసీపీ నాయకులు



**వెలిగండ్ల, జనవరి 6, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మంగళవారం తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వెలిగండ్ల జడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి, వెలిగండ్ల వైస్ ఎంపీపీ తాతపూడి మేరీ పుష్ప మర్యాదపూర్వకంగా కలిశారు. వీరి వెంట మండలానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో 460వ రక్త దానం



**అద్దంకి, జనవరి 6,ప్రభాతవార్త**
రక్త హీనత సమస్యతో బాధ పడుతున్న అద్దంకి గరటయ్యకాలనీవాసి దగ్గు కోటేశ్వరరావుకి అత్యవసరముగా బి నెగటివ్ రక్తం ఎక్కించవలసినదిగా వైద్యుల చెప్పగా, వారు రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్, సింగర కొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకరరావుని సంప్రదించారు. మురళీసుధాకరరావు, ఆర్‌టిసి బస్టాండ్ వద్ద కూరగాయల వ్యాపారం చేసే మారం వరప్రసాదరావుని ప్రోత్సహించి అరుదుగా లభించే బినెగటివ్ రక్తదానం చేయించారు.మురళీ సుధాకరరావు ప్రోత్సహించి చేయించిన 460వ రక్తదానం.ఈ కార్యక్రమములో రోటరీ అధ్యక్షులు బాచిన పూర్ణ చంద్రరావు, కార్యదర్శి అళహరి హరిప్రసాద్,చప్పిడి వీరయ్య పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ




**అద్దంకి,జనవరి 6,ప్రభాతవార్త**
వాసవిక్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సిద్ధ సూర్య ప్రకాష్ రావు పదవి బాధ్యత స్వీకరించి సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో వాసవి క్లబ్ అద్దంకి, వాసవి వనితక్లబ్ వారు 2026 సంవత్సరంలో మొదటి ప్రోగ్రాంగా కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం సిద్ధ సూర్యప్రకాష్‌రావు మల్లేశ్వరి, త్రివేణి పల్లవిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రెటరీ ఊటు కూరి ఉమా అన్నపూర్ణ,ఐపీసీ ఐతారాజా,డిస్ట్రిక్ ఆఫీసర్ వి.వి.ఆదినారాయణ,రీజనల్ చైర్మన్ తమ్మన శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ నాగండ్ల వెంకటరమణ, జోన్ చైర్ పర్సన్ కొల్లిపర లావణ్య, ప్రెసిడెంట్ చామర్తి గురుశేఖర్, సెక్రటరీ కుందా బాలాజీ,ట్రెజరర్ కొత్తమాసు నాగరాజు,వనిత ప్రెసిడెంట్ కె నాగలక్ష్మి,సెక్రటరీ నీలిశెట్టి సునీత,ట్రెజరర్ వి సుజాత,వాసవి సభ్యులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

## వరిలో అగ్గితెగులు నివారణ చర్యలు తీసుకోవాలి-ఎఒ




**అద్దంకి , జనవరి 6,ప్రభాతవార్త**
వరిలో అగ్గితెగులు నివారణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు.గోపాలపురం మరియు అద్దంకి అర్బన్ నందు నిర్వహించిన పొలం పిలుస్తోందికార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ వరిలో అగ్గితెగులు నివారణ కొరకు ట్రైసైక్లోజోల్ మందును ఎకరాకు 120 గ్రా పిచికారీ చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్న లో కత్తెర పురుగు నివారణ చర్యలు తీసుకోవాలని నివారణ కొరకు ఇమామెక్టిన్ బెంజోఏట్ మందు ను 1 గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు ప్రతి రైతు ఈ పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు శివాని,వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అద్దంకిలో విద్యుత్ అంతరాయం

**అద్దంకి , జనవరి 6, ప్రభాతవార్త**
పట్టణంలోని కొత్తగా నిర్మించిన టవర్ మీదకు లైన్ ఏర్పాటు చేసే కార్యక్రమంలో భాగంగా బుధవారం భవాని సెంటర్ వినాయకుడి గుడి దగ్గర నుంచి బస్టాండ్ వరకు, రోడ్డుకి తూర్పు వైపు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపియ బడుతుందన్నారు. అదే విధంగా మధ్యాహ్నం ఒకటిన్నర నుంచి 5 గంటల వరకు ఆర్టీసీ బస్టాండ్ నుండి ఒంగోలురోడ్‌లోని అన్న క్యాంటీన్ ఎదురు వరకు రోడ్డుకు తూర్పు వైపున విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు,వినియోగదారులుప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేసుకుని, సంస్థకు సహకరించవలసిందిగా డిఇ ఎం దామోదర్ కోరారు.

## పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టాలి

- దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



**దర్శి, జనవరి 6, ప్రభాతవార్త**
పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టాలని పార్టీ సీనియర్ నాయకులకు దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ సూచించారు. మంగళవారం దర్శి పార్టీ ఆఫీసులో నియోజకవర్గ స్థాయి మండల పార్టీ అధ్యక్షులు ఎంపీపీలు, జడ్పీటీసీలతో జిల్లా కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించి గ్రామ స్థాయి నుండి పార్టీ నిర్మాణానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 19వ తేదీ లోపు అన్ని గ్రామాల్లో గ్రామ కమిటీలు గ్రామ అనుబంధ సంఘాల కమిటీలు మండల అనుబంధ కమిటీలు పూర్తి చేయాలని అన్నారు. అన్ని కమిటీలు పూర్తి అయితేనే పార్టీ నిర్మాణం గట్టిగా ఉంటుందని అన్నారు. గ్రామ స్థాయి నుండి పార్టీ కార్యకర్తలకు ఏ సమస్య వచ్చిన మండల స్థాయి నాయకులు కలిసి కట్టుగా వారికి తోడు ఉండాలని చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో దర్శి మండల పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, దర్శి పట్టణ అధ్యక్షులు ముత్తినీడి సాంబ, దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల కృష్ణారెడ్డి, కురిచేడు మండల పార్టీ అధ్యక్షులు సుబ్బయ్య యాదవ్, ముండ్లమూరు మండల పార్టీ అధ్యక్షులు చింతా శ్రీనివాసరెడ్డి, తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు తూము సుబ్బారెడ్డి, జడ్పీటీసీలు నుసుం నాగిరెడ్డి, రత్న రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మారెడ్డి, రాష్ట్ర మున్సిపల్ వింగ్ ప్రధాన కార్యదర్శి కుమ్మిత అంజిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవ ప్రసాద్, వాణిజ్య విభాగం అధ్యక్షులు కొల్లా భాస్కర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు సూదిదేవర అంజయ్య, మాజీ ఎంపీపీలు పిచ్చిరెడ్డి, సుబ్బారెడ్డి, ఇత్తడి దేవదానం, జిల్లా అధికార ప్రతినిధి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య



**దర్శి ,జనవరి 6, ప్రభాతవార్త**
దర్శి మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య మంగళవారంపర్యటించారు. వార్డులో నిర్మిస్తున్న డ్రైన్, చప్టా నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పలు చోట్ల వీధి లైట్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటన లో మున్సిపల్ కమీషనర్ ఉమామహేశ్వరరావు, 17వ వార్డు కౌన్సిలర్ వలిబాబు, ఏఈ శ్రీరామ్ మూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుభాని, ఊరిబిండి మధు, వెంగళరవు, అంజి, దినకర్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పులిపాడు, ఉల్లగల్లు గ్రామాల్లో పొలం పిలుస్తోంది



**ముండ్లమూరు, జనవరి 6, ప్రభాతవార్త**
మండలంలోని పులిపాడు, పెద్ద ఉల్లగల్లు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు మండల వ్యవసాయ విస్తరణాధికారి వేమూరి శ్రీకీర్తి మాట్లాడుతూ రైతులందరూ రబీ సీజన్లో వేసిన ప్రతి పంటను ఈ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు విజయ నిర్మల, క్రాంతి రత్న, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన



**దర్శి, జనవరి 6, ప్రభాతవార్త**
బొట్లపాలెం, దర్శి మండలంలో పీఎంఆర్‌కేవీవై రబీ 2025-2026 కింద రబి పంటలో మేలైన యాజమాన్య పద్ధతులు, జీవన ఎరువుల వాడకంపై బొట్లపాలెం రైతు సేవా కేంద్రం పరిధిలో 30 మంది రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణా కార్యక్రమం జిల్లా వనుల కేంద్రం, ఒంగోలు వారి ఆధ్వర్యంలో పీఎం ఆర్‌కేవీవై డీపీఆర్-2025-26 పథకంలో 2వ రోజు శిక్షణా కార్యక్రమంలో భాగంగా జీవన ఎరువుల వాడకం వలన కలిగే ఉపయోగాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో దర్శి ఏడీఏ కే.బాలాజీ నాయక్ రైతులందరూ సాగు ఖర్చు తగ్గించి భూ ఆరోగ్యం కాపాడేందుకు పచ్చి రొట్ట ఎరువులు, జీవన ఎరువులు ఎంతగానో సహాయపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల వ్యవసాయాధికారి కే.రాధ, ఏ.శైలజ రాణి, వీఏఏ శంకర్, రైతులు పాల్గొన్నారు.

## పాసు పుస్తకాలు పంపిణీ చేసిన డిప్యూటీ తహాశీల్దార్ శ్రీకాంత్



**ముండ్లమూరు, జనవరి 6, ప్రభాతవార్త**
మండలంలోని బసవపురం గ్రామంలో రీ సర్వే పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేసిన మండల డిప్యూటీ తహసీల్దార్ ఆర్.శ్రీకాంత్. ఈ సందర్భంగా మండలంలోని రీ సర్వే జరిగిన గ్రామాల్లో నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రీ సర్వే జరిగిన చోట ప్రతిగ్రామంలో పంపిణీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు,గ్రామంలోని నాయకులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పరణం వారి దాతృత్వం



**వేటపాలెం, జనవరి 6, ప్రభాతవార్త**
వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు లక్ష 25 వేల రూపాయల విలువ గల బెంచీలను పరణం అంజన్ కుమార్ బహుకరించారు. అదే సమయంలో పాఠశాలలో పాడైపోయి నిరుపయోగంలో ఉన్న బెంచీలను గమనించిన అంజన్ కుమార్, వారి అన్నదారు పరణం. అంకన్న నాయుడు జ్ఞాపకార్ధం 45వేలు రూపాయలతో బాగు చేయించి వినియోగంలోకి తీసుకొచ్చారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని తెలిపారు. ఈ సంద్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ గతంలో బాలికోన్నత పాఠశాలకు స్థలములు కేటాయించింది. తమ తండ్రి అని గుర్తు చేసుకున్నారు. పాఠశాల అభ్యున్నతికి భవిష్యత్తులో మరిన్ని కార్యకలాపాలు చేపడతానని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 7 నుండి దివ్యాంగులకు, వయోవృద్దులకు సహాయ పరికరాల గుర్తింపు శిబిరం



**చీరాల, జనవరి 6, ప్రభాతవార్త**
బాపట్ల జిల్లాలోని దివ్యాంగులకు, వయోవృద్దులకు భారత ప్రభుత్వం సామాజిక న్యాయ, సాధికారిత మంత్రిత్వ శాఖ వారు ఆలింకో సంస్థ ద్వారా అర్హులైన దివ్యాంగులకు ఉపకరణములు, సహాయ పరికరాలు గుర్తింపు శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరుతున్న నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా. దివ్యాంగులకు చేతి కర్రలు, చంక కర్రలు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు, మూడు చక్రాల ట్రై సైకిళ్లు అంధులకు చేతి కర్రలు, 80శాతం ఉన్న శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటర్ సైకిళ్లు అర్హులైన వారిని గుర్తించి అందజేస్తారు. దివ్యాంగులు వచ్చేటప్పుడు సదరం సర్టిఫికేట్ రేషన్ కార్డు, ఆదార్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం, యుడీఐడీ కార్డు, రెండు పాస్‌ఫోర్ట్ ఫొటోలు, దివ్యాంగులు, తప్పనిసరిగా వారి యొక్క ఫోన్ నెంబర్ నబోతు చేపించుకోవాలి. రాష్ట్ర వయో శ్రీ యోజన పథకం ద్వారా వయోవృద్దులకు చేతి కర్రలు, వాకర్లు, మూడు కాళ్లచేతి కర్రలు, నాలుగు కాళ్ల చేతి కర్రలు, చంక కర్రలు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు అర్హులైన వారికి అందజేస్తారు. బాపట్ల జిల్లాలో ఈనెల 7 నుంచి 13వ తేదీ వరకు అందజేస్తారని తెలియజేశారు.

## హోంమంత్రి అనితను కలిసిన ఎమ్మెల్యే మద్దులూరి



**చీరాల, జనవరి 6 ,ప్రభాతవార్త**
ఏపీ సెక్రటేరియట్‌లో హోం మంత్రి వంగలపూడి అనితను చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి, పలు అమలుపై చర్చించారు. ఓడరేవు రామాపురం బీచ్‌ల నందు టూరిస్టుల భద్రత నేపథ్యంలో ప్రత్యేక పోలీసు సిబ్బందిని కేటాయించాలని కోరారు.

## ముదిరి పాకాన పడిన ప్రోటోకాల్ వ్యవహారం

- ఎమ్మెల్యే ప్రోటోకాల్ గళంతో చిర్రెత్తి అసహనానికి లోనైన ఇన్‌చార్జి
- ప్రోటోకాల్, ఎమ్మెల్యే హక్కుల పరిరక్షణ పాటించని అధికారగణంపై ఆరోపణలు
- తాటిపర్తి వర్సెస్ ఎరిక్షన్
- తిరునాళ్లలో మీసం తిప్పి తొడగొట్టి సవాల్ విసిరిన ఎరిక్షన్ బాబు
- అధికార మదంతో కారుకూతలు కూయడం మగతనం అనిపించుకోదు
- పులిమీసం తిప్పదు తొడలు కొట్టదు అంటూ ఎమ్మెల్యే తాటిపర్తి ఖండన



**యర్రగొండపాలెం, జనవరి 6, ప్రభాతవార్త**
ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఇటీవల జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గంలో అధికార పార్టీ ఇన్‌చార్జి నియంత పోకడల గురించి అధికారులు పాటించని ప్రోటోకాల్ వ్యవహారంపై ధ్వజమెత్తినప్పటి నుండి తనపై నెగ్గిన రాజకీయ ప్రత్యర్థి అయిన తాటిపర్తి చంద్రశేఖర్‌పై ఎరిక్షన్‌బాబు కాలు దువ్వుతూ వస్తున్నారు. తాజాగా యర్రగొండపాలెం మండల పరిధిలో పలు గ్రామాలలో జరిగిన తిరునాళ్ళ సందర్భంగాలో ఎరిక్షన్‌బాబు ఎమ్మెల్యేపై తీవ్ర వ్యాఖ్యాన్యాలు చేస్తూ మీసాలు తిప్పుతూ తొడలు కొడుతూ సవాళ్ళు విసరడంతో అవే గ్రామాలలో జరిగిన తిరునాళ్ళలో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అవేశాకావేషాలకు లోను కాకుండా ప్రత్యర్థి సవాళ్ళను నవ్వుతూ తిప్పికొట్టారు. యర్రగొండపాలెం నియోజకవర్గం ఏర్పాటు జరిగినప్పటి నుంచి రాజకీయాలలో నియోజకవర్గం నిరంతరం వైసీపీకి రాజకీయ సంచలనాలకు నిలయంగా ఉంటున్న విషయం తెలిసిందే. తాజాగా మరో సారి ఈ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల నాయకుల మధ్య సవాళ్ళు, ప్రతి సవాళ్ళతో రాజకీయం ఒక్క సారిగా వేడెక్కింది. ఇక్కడ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ రాజ్యాంగ పరమైన ప్రోటోకాల్ అంశం పదే పదే తెరమీదకు తేవడంతో తాటిపర్తి చంద్రశేఖర్ గూడూరి ఎరిక్షన్‌బాబు మధ్య రాజకీయ యుద్ధం నిత్యకృత్యంగా మారింది. భిన్న రాజకీయ పార్టీల తరుపున ఆ పార్టీల ప్రతినిధులుగా ఎన్నికల్లో నిలబడి ప్రారంభమైన వీరద్దరి వైరం నేటికి కొనసాగుతుంది. రెండేళ్ళగా అంతగా విమర్శించుకొని వీరు ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో తన హక్కుల ఉల్లంఘన ప్రోటోకాల్‌పై ప్రతి సమావేశంలో తాటిపర్తి చంద్రశేఖర్ ధ్వజమెత్తిన ప్రతిసారి, అధికార పార్టీ నియోజకవర్గ బాధ్యుడిగా ఉన్న ఎరిక్షన్‌బాబు అ కారణంగా అసహనంతో ఎమ్మెల్యేపై విరుచుకుపడుతున్నారని ఆ వర్గం ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఇద్దరి మధ్య ప్రత్యక్ష పోరు అన్నట్లుగా పరిస్థితి తయారైంది. అధికార పార్టీలో ఇన్‌చార్జిగా ఉన్న ఎరిక్షన్‌బాబు మెప్పు కోసం చిన్న చితక నాయకులు అడ్డదిడ్డంగా ఎమ్మెల్యేపై అకారణ ఆరోపణలు చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రజా ప్రతినిధులుగా పదవులు ఎలగబెడుతున్నా వారు దండిగానే ఉన్న అధికార పార్టీకి ఎరిక్షన్‌బాబుకు బయపడి ఒకరు కూడా సమావేశం నిర్వహించడానికి ముందుకు రాకపోవడం గమనార్హం. మంచికి చెడుకు ఎమ్మెల్యే ఒక్కరే గళం విప్పాల్సిన పరిస్థితులు ఉండడంతో రోజువారీగా ఈ ఇద్దరి నాయకుల మధ్య సవాళ్ళు, ప్రతి సవాళ్ళు కొనసాగుతున్నాయి. మధ్యలో అధికార పార్టీకి చెందిన ప్రముఖ వైద్యులు మన్నే రవీంద్ర ఇప్పటికే ఎఇక్షన్‌బాబు అవినీతిని ఎండగడుతూ ప్రత్యక్ష పోరుకు ముఖ్య భూమిక నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. సంక్రాంతి సంబరాలు సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ జాతీయ స్థాయిలో ఎడ్ల పందేలను నిర్వహిస్తూ ఉండడం కూడా తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జికి రుచించని విషంగా మారిందనే చర్చ సాగుతుంది. దాంతో ఇక సంక్రాంతి సంబరాల ఎడ్ల పందేలు ముగిసేంత వరకు సవాళ్ళు, ప్రతి సవాళ్ళతో యర్రగొండపాలెం నియోజకవర్గంలో నిత్యం పొలిటికల్ హీట్ సెగలు పుట్టిస్తూ ఉండటం ఖాయంగా కనిపిస్తుంది.

## చీరాల, చిన్నగంజాం వైన్‌బెల్టు షాపులలో జోరుగా కల్తీ మద్యం విక్రయాలు

- ప్రాణాలు తీస్తున్న కల్తీ మద్యం, నిద్రావస్థలో అధికారులు
- వైన్ షాపులు బెల్టు షాపులే కేంద్రంగా విష కల్తీ మద్యం వ్యాపారం
- రాత్రి 11 నుండి ఉదయం 11 గంటల వరకు విష మద్యం విక్రయాలు ఎక్సైజ్ మౌనం
- ప్రజల ప్రాణాలతో చెలగాటం, కల్తీ మద్యం విక్రయాలు జోరు
- రాజకీయ ఆశ్రయంతోనే కల్తీ మద్యం దందా ఎవరి కట్నం ఎంత..?

అధికారుల మౌనం వెనుక మర్మం

- అధికారుల అండదండలతో బెల్టు, వైన్ షాపుల్లో అరాచకం



**చీరాల, పర్చూరు, జనవరి 6, ప్రభాతవార్త**
చీరాల- చిన్నగంజాం పరిసర ప్రాంతాల్లో కల్తీ మద్యంఅమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. వైన్ షాపులు, బెల్టు షాపులే కేంద్రంగా ఆరి పై మూతలు ఓపెన్ చేసి మరీ కల్తీచేసిన మద్యాన్ని జోరుగా విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి 11గంటల నుండి ఉదయం 11 గంటల మధ్యలోనే కల్తీ మద్యం మొత్తాన్ని అమ్మేస్తూ, వ్యాపారులు స్వేచ్ఛగా దందా సాగిస్తున్నాని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ వ్యాపారానికి ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతి ఉన్నట్లుగా వ్యవహారం సాగుతోందని భారీగా మామూళ్లు వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఈ కల్తీ మద్యం వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు, ప్రాణాపాయం కూడా తలెత్తే పరిస్థితి నెలకొందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వెనుక మర్మం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

**ప్రజా ప్రతినిధుల అనుచరులే దందా నడిపేది :**
చీరాలలో ఓ ప్రజా ప్రతినిధికి అనుచరుడైన బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్ చీరాల చిన్నగంజాంలో వైన్ షాపులు నడుపుతూ వాటిలో కల్తీ మద్యాన్ని విక్రయిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులకు తెలిసినప్పటికి ఎటువంటి చర్య విచారణ చేయలేదని పరిస్థితి అదే విధంగా చీరాల నుండి చిన్నగంజాం వరకు కల్తీ మద్యం అమ్మకాలు భగ్గుమంటున్నాయి. ప్రభుత్వ నిబంధనలను తుడిచిపెట్టేసి, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి జరుగుతున్న ఈ అక్రమాలు అధికారుల నిశ్శబ్దానికి చక్కటి నిదర్శనంగా మారాయి. చీరాల తీర ప్రాంతాలలో ఉన్న బెల్టు షాపుల్లో అధికంగా నకిలీ, కల్తీ మద్యం విక్రయాలు సాగుతున్నాయన్న విషయం అందరికి తెలిసినప్పటికి సంబంధిత అధికారుల నుంచి మాత్రం ఎటువంటి చర్యలు కనిపించడం లేదు. క్యూ ఆర్ కోడ్ వ్యవస్థ, మద్యం ట్రాకింగ్ పద్ధతుల్లో అమల్లో ఉన్నప్పటికి కల్తీ మద్యం అమ్మకాలు తగ్గకపోగా, మరింత పెరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రి 11గంటల నుండి ఉదయం 11గంట లవరకు దందా కొంత మంది వైన్ షాపులు, బెల్టు షాపుల్లో రాత్రి పూట నుంచి ఉదయం వరకు మద్యం అమ్మకాలు సాగుతుండగా, క్యూత్ ట్యాగ్ ఉన్న ఒరిజనల్ బాటిళ్లలోనే మూత తీసి సీల్ వేసి నకిలీ మద్యం నింపి విక్రయిస్తున్న దుస్థితి బయటపడుతోంది. ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టి జరుగుతున్న ఈ దందాకు,కొందరు ప్రజా ప్రతినిధులు, ప్రభావశీలుల నిలుస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, కల్తీ మద్యం విక్రయించే వైన్ షాపులు, బెల్టు షాపులపై దాడులు జరిపి విచారణ చేపట్టాలని లైసెన్స్ రద్దు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడేలా, ప్రజల ఆరోగ్యాలను ప్రమాదంలో పడేసేలా సాగుతున్న ఈ అనధికార కార్యకలాపాలప తక్షణ చర్యలు తీసుకోవాలని చీరాల పర్చూరు నియోజకవర్గ ప్రజలు కల్తీ మద్యం వారి నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలి




**చీరాల, జనవరి 6, ప్రభాతవార్త**
అనుమతులు లేని ఇసుక అక్రమ రవాణా చేయు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాంటి రవాణా చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని రెవెన్యూ డివిజనల్ అధికారి చీరాల వారు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చీరాల, వేటపాలెం, చిన్నగంజాం మండలంలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా తగు చర్యలు తీసుకొనుటకు రెవెన్యూ, పోలీసు, పంచాయతీ రాజ్ అధికారులోత ఆర్డీవో, చీరాల జాయింట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రెవెన్యూ, మైనింగ్,పోలీసు,పంచాయతీరాజ్ అధికారులు కలిసి కట్టుగా వ్యవహరిస్తూ చిన్నగంజాం నుండి చీరాల వరకు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సదరు తనిఖీలలో చెక్ పోస్టు అధికారులు కాకుండా నేరుగా వాహనాలు పట్టుబడితే సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తికి విశిష్ట పురస్కారం

**అద్దంకి , జనవరి 6,ప్రభాతవార్త**
నర్సరావుపేటలోని శ్రీ గాయత్రీ పరివారక సత్సంగ్ 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించు కుని, 7తేదిన ప్రముఖ సాహితీవేత్త,పరిశోధకులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి విశిష్టవ్యక్తి పురస్కారం అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్రమూర్తి సాహిత్య సేవలను, సమాజానికి అందిస్తున్న మేధోపరమైన కృషిని ప్రశంసిస్తూ సాహితీ కౌముది సంస్థ తరపున అభినందనలు తెలియజేశారు.సంస్థ గౌరవాధ్యక్షులు వారణాసి రఘురామశర్మ,కార్యదర్శి కె.వి. పోలిరెడ్డి, కోశాధికారి చుండూరి మురళీ సుధాకరరావుతో పాటు సంస్థ సభ్యులు శ్రీరామచంద్రమూర్తికి అభినందనలు తెలిపారు.

